



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 సంచిక : 338 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 12 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :338 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 12 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur





## ఏపీలో లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్..

### సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

- మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్‌ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆదేశం
- కుప్పం, అమరావతి సహా నాలుగు కొత్త విమానాశ్రయాల పనులు ప్రారంభించాలని సూచన
- పోర్టులను రాష్ట్రానికి ఆర్థిక వనరులుగా మార్చడమే లక్ష్యమని స్పష్టీకరణ
- మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా హార్బర్ల అప్‌గ్రేడ్‌పై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం



పెన్ పవర్ డెస్క్:ఏపీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని కీలకమైన పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల మొదటి దశ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా ఈ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, వాటిని రాష్ట్రానికి ఆర్థిక వనరులుగా మార్చాలని ఆయన సూచించారు. సోమవారం ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో చంద్రబాబు ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో రవాణా, సరఫరా వ్యవస్థలను మరింత పటిష్టం చేసేందుకు ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్‌ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పోర్టులు, విమానాశ్రయాలు, రహదారులను అనుసంధానిస్తూ సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు.

వివరాలు 2లో..

## పులివెందులలో ఓటుకు పది వేలు ఇస్తున్నారు

- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలు
- ప్రభుత్వంపై వైసీపీ నేత పేర్ని నాని సంచలన ఆరోపణలు
- ఓటుకు పది వేల రూపాయలు ఆశచూపిస్తున్నారన్న మంత్రి
- టీడీపీ నేతలు ఓటర్ల ఇంటికి వెళ్లి, ఓటర్ స్లిప్స్ లాక్కుంటున్నారని విమర్శ
- ఇవ్వకపోతే బెదిరిస్తున్నారని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల నేపథ్యంలో ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వం దిగజారి ప్రవర్తిస్తోందని, ఓటుకు పది వేల రూపాయలు ఆశచూపిస్తున్నారని ఆరోపించారు. ఓటర్ల ఇంటికి వెళ్తున్న టీడీపీ నేతలు.. ఓటర్ స్లిప్‌లు లాక్కుంటున్నారని.. ఇవ్వకపోతే ఓటర్లను బెదిరిస్తున్నారని తెలిపారు. పేర్ని నాని మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని చంద్రబాబు అపహాస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కొత్తపల్లి, నల్లపరెడ్డిపల్లె, ఎర్రిపల్లి, నల్లగొండువారిపల్లిలో టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ స్లిప్పులను తీసుకుంటున్నారని తెలిపారు. ఓటుకు పది వేల రూపాయలు ఆశచూపి.. ఓటర్ స్లిప్పులు ఇవ్వకపోతే బెదిరిస్తున్నారని అన్నారు. వైసీపీ నేతలపై దాడులు చేస్తాం, కేసులు పెడతామని బెదిరిస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ అక్రమాల నేపథ్యంలో రేపు ఉదయంలోపు మళ్లీ

వివరాలు 2లో..



## మోదీ ఓట్ల దొంగ కాబట్టే మౌనంగా ఉన్నారు

- ఓట్ చోర్ క్యాంపెయిన్ ను ప్రతి ఇంటికి చేరుస్తామన్న షర్మిల
- నకిలీ ఓటర్ల జాబితా ఎందుకు తారుమారయిందని ప్రశ్న
- బీజేపీ చేతిలో ఈసీ కీలుబొమ్మగా మారిందని విమర్శ

పెన్ పవర్ డెస్క్:బీజేపీ, ఈసీకి వ్యతిరేకంగా'ఓట్ చోర్ క్యాంపె యిన్'ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఏపీలో సైతం ఈ కార్యక్రమాన్ని ప్రతి గడపకు చేరుస్తామని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తెలిపారు. ఓట్ల దొంగ మోదీ తీరును,

వివరాలు 2లో..



## రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై దర్యాప్తు జరపాలి

- బీజేపీ, ఈసీ నేరపూరిత మోసాలకు పాల్పడ్డాయన్న స్టాలిన్
- ఈసీని బీజేపీ రిగ్గింగ్ యంత్రంగా మార్చిందని మండిపాటు
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేమని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:బీజేపీ, ఎలక్షన్ కమిషన్ కలిసి నేరపూరిత మోసాలకు పాల్పడ్డాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు తమిళనాడు

వివరాలు 2లో..

## రాహుల్ గాంధీ అరెస్ట్.. ఢిల్లీలో హైటెన్షన్

- ఈసీ కార్యాలయానికి కూటమి ఎంపీల ర్యాలీ
- అడ్డుకున్న పోలీసులు.. ఖర్గే, అఖిలేశ్ యాదవ్ సహా పలువురి అరెస్ట్
- ప్రత్యేక బస్సుల్లో పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు



పెన్ పవర్ డెస్క్:పార్లమెంట్ భవనం నుంచి ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా బయ లుదేరిన కూటమి ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే,

వివరాలు 2లో..

## చంద్రబాబు, పవన్ అపాయింట్ మెంట్ కావాలని సినీ నిర్మాతలు కోరారు

- కందుల దుర్గేశ్ తో భేటీ అయిన సినీ నిర్మాతలు
- ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన విషయాలపై చర్చ
- ప్రభుత్వం నుంచి సహకారం అందిస్తామన్న మంత్రి



పెన్ పవర్ డెస్క్:టాలీవుడ్ ఫిలిం ఛాంబర్ అసోసియేషన్ సభ్యులు ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తో సమావేశమయ్యారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి కీలక విషయాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఫిలిం ఫెడరేషన్ స్ట్రైక్ గురించి మంత్రికి సినీ ప్రముఖులు వివరించారు. ఈ సందర్భంగా మీడియాతో కందుల దుర్గేశ్ మాట్లాడుతూ...

వివరాలు 2లో..

## 60 ఏళ్ల ఆదాయపు పన్ను చట్టానికి స్వస్తి.. లోక్‌సభలో కొత్త బిల్లు పాస్



- ప్రతిపక్షాల తీవ్ర నిరసనల మధ్య లోక్‌సభలో రెండు కీలక ఆర్థిక బిల్లులు పాస్
- మూజువాణి ఓటుతో ఆదాయపు పన్ను బిల్లు, పన్నుల చట్టాల సవరణ బిల్లుకు ఆమోదం
- ఆరు దశాబ్దాల నాటి 1961 ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కొత్త చట్టం
- ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణను వ్యతిరేకిస్తూ విపక్షాల ఆందోళన
- సౌదీ అరేబియా పెట్టుబడులకు పన్ను మినహాయింపులు కల్పించే సవరణలు
- వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త ఆదాయపు పన్ను చట్టం

వివరాలు 2లో..

## ఏపీలో ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి మార్గదర్శకాలు విడుదల...

### ఈ బస్సుల్లో ఉచితం వర్తించదు!

- ఈ నెల 15న ప్రారంభం కానున్న ఆర్టీసీలో ఉచిత ప్రయాణ పథకం
- ఐదు కేటగిరీల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నట్టు ప్రభుత్వం వెల్లడి
- అంతరాష్ట్ర బస్సు సర్వీసుల్లో ఉచితం వర్తించదు

పెన్ పవర్ డెస్క్:ఏపీలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకానికి సమయం ఆసన్నమవుతోంది. ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి' పేరుతో ఈ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించబోతోంది.

వివరాలు 2లో..



## ఏపీ లిక్కర్ స్కామ్... కీలక ఆధారాలతో రెండో ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సిట్

- ముగ్గురు నిందితుల పాత్రపై ఆధారాలను పొందుపరిచిన సిట్
- ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని వెల్లడి
- గత జులై 19న తొలి ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సిట్



పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. తాజాగా ఏసీబీ కోర్టులో 200 పేజీలతో కూడిన రెండో ఛార్జ్ షీట్‌ను దాఖలు చేసింది. ఈ ఛార్జ్ షీట్ లో ముగ్గురు నిందితుల పాత్రపై కీలక ఆధారాలను సిట్ పొందుపరిచింది. బాలాజీ గోవిందప్ప, ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి పాత్రలను వివరించింది. ఈ ముగ్గురి కాల్ డేటా

వివరాలు 2లో..

## రాహుల్‌కు నోటీసులా? వాళ్లెవరు?

### ఈసీపై డీకే శివకుమార్ ఫైర్

- ఓట్ల మోసం ఆరోపణలపై రాహుల్ గాంధీకి కర్ణాటక ఈసీ నోటీసులు
- రాహుల్‌కు నోటీసులిచ్చే అధికారం ఎన్నికల సంఘానికి లేదన్న డీకే శివకుమార్
- అవసరమైతే మేమే ఈసీకి నోటీసులు ఇస్తామంటూ డీకే హెచ్చరిక
- షకున్ రాణి అనే మహిళ రెండుసార్లు ఓటేశారని రాహుల్ ఆరోపణ
- ఆరోపణలపై ఆధారాలు సమర్పించాలని రాహుల్‌ను కోరిన ఎన్నికల అధికారి

వివరాలు 2లో..



## నేడు పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక..

### ఈసీపై అవినాశ్ రెడ్డి విమర్శలు



- పోలింగ్ బూత్ లను మార్చడం వల్ల ఎవరి ఓటు ఎక్కడుందో అర్థం కాని పరిస్థితి ఉందన్న అవినాశ్
- టీడీపీ నేతలు డబ్బులు పంచుతున్నారని ఆరోపణ
- నల్లపరెడ్డిపల్లెకు బయటి వ్యక్తులు భారీగా వచ్చారన్న అవినాశ్

పెన్ పవర్ డెస్క్:ఎన్నికల సంఘంపై వైసీపీ కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. పోలింగ్ బూత్ లను మార్చడం వల్ల ఎవరి ఓటు ఎక్కడుందో ఓటరుకి అర్థం కాని

వివరాలు 2లో..

## వీధుల్లో కుక్కలు వద్దు.. వెంటనే తరలించండి



### సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు

పెన్ పవర్ డెస్క్:వీధి కుక్కల బెడదపై సుప్రీం కోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోని నివాస ప్రాంతాల నుంచి వీధి కుక్కలన్నింటినీ వెంటనే పట్టుకుని, ప్రత్యేక షెల్టర్లకు

వివరాలు 2లో..

- ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వీధి కుక్కల తరలింపునకు సుప్రీం ఆదేశం
- అడ్డుకునే వారిపై కఠిన చర్యలని హెచ్చరిక
- నివాస ప్రాంతాలను కుక్కలు లేకుండా చేయాలని స్పష్టీకరణ
- తరలింపును ఆపేందుకు దత్తతలకు అనుమతి లేదు
- షెల్టర్ల నుంచి కుక్కలను తిరిగి వదలొద్దని హుకుం
- పెరిగిపోతున్న కుక్కకాటు, రేబిస్ మరణాలపై ఆందోళన

## ఎడిటర్ వ్యూ

### రోజా చుట్టు బిగుసుకుంటున్న ఉచ్చు.. ముహూర్తం డిసైడ్ అయినట్లేనా?

మాజీ మంత్రి ఆర్కే రోజా అరెస్ట్ కు రంగం సిద్ధమయినట్లు ప్రచారం ఊపందుకుంది. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పెద్దయెత్తున అవినీతి జరిగిందని కూటమి ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ నివేదికను ఈరోజు, రేపట్లో సమర్పించనుంది. ఈ నివేదిక తర్వాత ఆర్కే రోజాను అరెస్ట్ చేయడం ఖాయమని అంటున్నురు. ఇటీవల ఆర్కే రోజా రాజకీయంగా యాక్టివ్ అయ్యారు. ఆమె కూటమి ప్రభుత్వంపై పెద్దయెత్తున విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజా నేతృత్వంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో నివేదిక అందిన తర్వాత యాక్షన్ తీసుకుంటారని అటున్నారు. అది ఎప్పుడన్నది చెప్పకపోయినా వంద కోట్లకు పైగానే ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో అవినీతి జరిగిందిని విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ అధికారులు తేల్చినట్లు తెలిసింది.

**టీడీపీ నుంచి...**

తెలుగుశం పార్టీలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆర్కే రోజా తర్వాత వైసీపీలో చేరారు. నగరి నియోజకవర్గంలో రెండు సార్లు విజయం సాధించారు. మూడోసారి మాత్రం 2024 ఎన్నికల్లో గాలి భాను ప్రకాష్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఇటీవల కాలంలో కొన్ని బుల్లి తెర షోలలో కూడా ఆర్కే రోజా పాల్గొంటున్నారు. ఇదే సమయంలో వైసీపీకి వాయిస్ గా మారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లపై ఆర్కే రోజా తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజా లోకేశ్ రెడ్ బుక్ లో మొదటి పేజీలోనే పేరుందన్న టాక్ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. దీంతో రోజా చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు కనిపిస్తుంది.

**ఫిర్యాదులు అందడంతో...**

ఆర్కే రోజా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తొలి రెండున్నరేళ్లు ఏపీఐఐసీ కార్పొరేషన్ ఛైర్మన్ గా పనిచేసి తర్వాత టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా పదవి బాద్యతలను చేపట్టారు. మంత్రిగా ఉన్న సమయంలో ఆడుదాం ఆంధ్ర పేరిట వైసీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్రమంతటా క్రీడా సంబరాలను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపించారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని టీడీపీ నేతలు సీఐడీ అధికారులకు ఫిర్యాదు కూడా చేశారు కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై సీఐడీకి ఫిర్యాదు చేశాయి.

**చేతివాటం ప్రదర్శించారంటూ...**

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో వంద కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని వారు ఆరోపించారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ కూడా అదే తేల్చినట్లు తెలిసింది. ఆడుదాం ఆంధ్ర కేసులో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పేరు కూడా వినపడింది. పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు గత కొన్నాళ్లుగా విచారణ చేసి దీనికి సంబంధించిన ఆధారాలను సేకరించారు. కేవలం వైసీపీకి చెందిన వారికే బహుమతులను అందచేశారని, అలాగే నిధులను ఖర్చు చేయడంలోనూ చేతివాటాన్ని ప్రదర్శించారని విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విచారణలో వెల్లడయినట్లు తెలిసింది. దీంతో ఆర్కే రోజాను అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జరుగుతుంది.

## 60 ఏళ్ల ఆదాయపు పన్ను చట్టానికి స్వస్తి..
# లోక్‌సభలో కొత్త బిల్లు పాస్

ప్రతిపక్ష సభ్యుల తీవ్ర నిరసనలు, నినాదాల మధ్యే కేంద్ర ప్రభుత్వం రెండు కీలక ఆర్థిక బిల్లులను లోక్‌సభలో ఆమోదింపజేసుకుంది. సోమవారం సభలో తీవ్ర గందరగోళం నెలకొన్నప్పటికీ, ఆదాయపు పన్ను బిల్లు-2025, పన్నుల చట్టాల (సవరణ) బిల్లు-2025 మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వ్యతిరేకిస్తూ విపక్షాలు ఆందోళనకు దిగాయి.సోమవారం సాయంత్రం 4 గంటలకు సభ ప్రారంభమైన వెంటనే, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. అదే సమయంలో ప్రతిపక్ష సభ్యులు “ఓట్ల దొంగతనం ఆపండి”, “ఎస్ఐఆర్ వాపస్ తీసుకోండి” అంటూ నినాదాలతో హెూరెత్తించారు. ఈ గందరగోళం నడుమనే స్పీకర్ స్థానంలో ఉన్న సంధ్యా రాయ్ బిల్లులపై ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేశారు.

**60 ఏళ్ల చట్టం స్థానంలో కొత్త బిల్లు**

కొత్తగా ఆమోదం పొందిన ఆదాయపు పన్ను బిల్లు, 2025, గత ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న 1961 నాటి చట్టం స్థానంలోకి రానుంది. బీజేపీ ఎంపీ బైజయంత్ పండా నేతృత్వంలోని పార్లమెంటరీ సెలెక్ట్ కమిటీ చేసిన 285 సిఫార్సులను ఈ కొత్త బిల్లులో పొందుపరిచారు. ఈ బిల్లు ద్వారా పన్నుల భాషను సరళతరం చేయడం, మినహాయింపులపై స్పష్టత ఇవ్వడం, గృహ రుణంపై వడ్డీ, ప్రామాణిక తగ్గింపులు వంటి విషయాల్లో ఉన్న సందిగ్ధతలను తొలగించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కొత్త చట్టం 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.

**పన్నుల చట్టాల సవరణ బిల్లులో కీలక మార్పులు**

దీంతో పాటు ఆమోదం పొందిన పన్నుల చట్టాల (సవరణ) బిల్లు ద్వారా పలు సంస్కరణలు చేపట్టారు. యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్) చందాదారులకు కూడా న్యూ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్) తరహాలోనే పన్ను మినహాయింపులు వర్తింపజేయనున్నారు. అలాగే, భారత్‌లో పెట్టుబడులు పెట్టే సౌదీ అరేబియాకు చెందిన పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌కు ప్రత్యక్ష పన్నుల నుంచి ఉపశమనం కల్పించారు. ఆదాయపు పన్ను సోదాల కేసుల్లో బ్లాక్ అసెస్‌మెంట్‌కు సంబంధించిన నిబంధనలను కూడా ఈ బిల్లు ద్వారా క్రమబద్ధీకరించారు.

బిల్లుల ఆమోదం అనంతరం కూడా ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగడంతో సభను మంగళవారానికి వాయిదా వేశారు. మరోవైపు, యువతలో అధికమవుతున్న మొబైల్ ఫోన్ల వాడకం, ఇంటర్నెట్‌లో అశ్లీల సమాచారం వంటి అంశాలపై చర్చల అనంతరం రాజ్యసభ కూడా వాయిదా పడింది.

## రాహుల్‌కు నోటీసులా? వాళ్లెవరు?

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కర్ణాటక రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేయడంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చే అధికారం ఎన్నికల సంఘానికి లేదని ఆయన సోమవారం స్పష్టం చేశారు. అవసరమైతే తామే ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, “రాహుల్ గాంధీకి నోటీసులు ఇవ్వడానికి వాళ్లెవరు? వాళ్లను నోటీసులు ఇవ్వమనండి. నోటీసులు ఇచ్చే అధికారం మాకుంది, మేమే వాళ్లకు నోటీసులు పంపిస్తాం” అని డీకే శివకుమార్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా తాము ఎన్నికల్లో గెలిచామని, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే హక్కు మాత్రమే ఈసీకి ఉందని, తమకు నోటీసులు జారీ చేసే హక్కు లేదని ఆయన అన్నారు. ఈసీ నోటీసులపై చట్టపరంగా స్పందిస్తామని తెలిపారు.

**అసలేం జరిగింది?**

ఎన్నికల్లో మోసం జరిగిందంటూ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని కోరుతూ కర్ణాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వి. అన్బుకుమార్ ఆదివారం ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఆగస్టు 7న ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో షకున్ రాణి అనే మహిళ రెండుసార్లు ఓటు వేశారని రాహుల్ ఆరోపించారు. పోలింగ్ అధికారి రికార్డుల ప్రకారమే తాను ఈ విషయం చెబుతున్నానని, అందుకు సంబంధించిన పత్రాన్ని కూడా ప్రదర్శించారు.

అయితే, రాహుల్ చూపించిన పత్రం అధికారికమైనది కాదని సీఈఓ తన నోటీసులో పేర్కొన్నారు. తాము జరిపిన ప్రాథమిక విచారణలో షకున్ రాణి ఒక్కసారే ఓటు వేసినట్లు తేలిందని వివరించారు. ఈ నేపథ్యంలో, షకున్ రాణి గానీ, మరెవరైనా గానీ రెండుసార్లు ఓటు వేశారని నిర్ధారణకు రావడానికి మీ వద్ద ఉన్న ఆధారాలను, సంబంధిత పత్రాలను సమర్పించాలని రాహుల్ గాంధీని ఆ నోటీసులో కోరారు. దీని ఆధారంగా తాము పూర్తిస్థాయి విచారణ చేపడతామని తెలిపారు.

ఈ నెల 8న జరిగిన ఓ ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, గత 10 ఏళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వీడియో రికార్డింగ్‌లను భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే, ఈసీఐ నేరాన్ని దాచిపెడుతున్నట్లేనని ఆయన ఆరోపించారు.

## ఏపీలో లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్..

- మొదటి పేజీ తరువాయి

దీని ద్వారా లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించి, ఎగుమతి సామర్థ్యాన్ని పెంచవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. పోర్టులు, పారిశ్రామిక ప్రాంతాలకు అనుసంధానం మెరుగుపరిచేందుకు, ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా పీపీపీ పద్ధతిలో రహదారుల విస్తరణ చేపట్టాలని అధికారులకు తెలిపారు. స్థానిక మత్స్యకారుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా, కొన్ని ఫిషింగ్ హార్బర్లను మైనర్ పోర్టులుగా అప్‌గ్రేడ్ చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం కోరారు. మచిలీపట్నం, రామాయపట్నం, మూలపేట, కాకినాడ గేట్‌వే పోర్టులతో పాటు, జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల తొలి దశ పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై దర్యాప్తు జరపాలి

- మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి స్టాలిన్ మద్దతు పలికారు. ఈసీని బీజేపీ రిగ్గింగ్ యంత్రంగా మార్చిందని ఆయన మండిపడ్డారు. పోలింగ్ కు సంబంధించి జరుగుతున్న అక్రమాలపై పోరాటంలో కాంగ్రెస్ తో డీఎంకే కలిసి నడుస్తుందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే అపహాస్యంపాలు చేస్తుంటే చూస్తూ ఊరుకోలేమని అన్నారు. రాహుల్ చేసిన ఆరోపణలపై దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.మరోవైపు, ప్రతి పౌరుడి ఓటు హక్కు కోసం ప్రతిపక్షాలు నిరసన తెలుపుతున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. స్పష్టమైన ఓటర్ల జాబితాను ఈసీ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక నియోజకవర్గంలో సర్వే నిర్వహించగా... దాదాపు లక్ష నకిలీ ఓట్లు తేలాయని గుర్తు చేశారు. ఈ నిజాన్ని దేశం ముందు ఉంచామని... అయినప్పటికీ ఎన్నికల కమిషన్ మాత్రం దీనిపై మౌనంగా ఉందని విమర్శించారు. ఇంకోవైపు ఈరోజు ఢిల్లీలో విపక్ష పార్టీల ఎంపీలు నిర్వహించిన ‘పార్లమెంట్ టు ఈసీ’ ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా పలువురు విపక్ష ఎంపీలు బ్యారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రాహుల్, ప్రియాంక సహా పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.

## వీధుల్లో కుక్కలు వద్దు.. వెంటనే తరలించండి

- మొదటి పేజీ తరువాయి

తరలించాలని సోమవారం స్పష్టం చేసింది. ఈ ప్రక్రియకు ఎవరైనా అడ్డుతగిలితే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని, కోర్టు ధిక్కరణగా పరిగణిస్తామని హెచ్చరించింది. పెరిగిపోతున్న కుక్కకాటు ఘటనలు, రేబిస్ మరణాలపై వచ్చిన వార్తలను సుమోటోగా స్వీకరించిన జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు విచారణ చేపట్టింది. “ఇది ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన విషయం. ఇందులో ఎలాంటి భావోద్వేగాలకు తావులేదు. తక్షణమే చర్యలు తీసుకోవాలి” అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వీధి కుక్కల సమస్యపై కేవలం కేంద్ర ప్రభుత్వం వాదనలు మాత్రమే వింటామని, జంతు ప్రేమికులు లేదా ఇతర సంస్థల పిటిషన్లను అనుమతించేది లేదని స్పష్టం చేసింది.ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోని మున్సిపల్ అధికారులు తక్షణమే ప్రత్యేక డాగ్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని కోర్టు ఆదేశించింది. కుక్కలను పట్టుకోవడం, స్టెరిలైజేషన్, టీకాలు వేయడంలో శిక్షణ పొందిన సిబ్బందిని నియమించాలని సూచించింది. షెల్టర్ల నుంచి కుక్కలు తప్పించుకోకుండా సీసీటీవీలు ఏర్పాటు చేయాలని, కుక్కకాటు ఘటనలపై ఫిర్యాదుల కోసం వెంటనే హెల్ప్‌లైన్ ప్రారంభించాలని స్పష్టం చేసింది. అవసరమైతే ఈ పని కోసం ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని సూచించింది.గతంలో కుక్కల తరలింపు కోసం ఒక స్థలాన్ని గుర్తించగా, జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ తెచ్చారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. “కొంతమంది జంతు ప్రేమికుల కోసం మన పిల్లలను బలివ్వలేం” అని వ్యాఖ్యానించింది. తరలింపును అడ్డుకునే ఉద్దేశంతో వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా అనుమతించేది లేదని తేల్చి చెప్పింది.షెల్టర్లకు తరలించిన ఏ ఒక్క కుక్కను కూడా తిరిగి వీధుల్లోకి వదలకూడదని, ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కోర్టు హెచ్చరించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్య ఢిల్లీలో 49 రేబిస్ కేసులు, 35,198 కుక్కకాటు ఘటనలు నమోదైనట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. పరిస్థితి తీవ్రంగా ఉందని, తక్షణ చర్యలు అత్యవసరమని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

## ఏపీ లిక్కర్ స్కామ్... కీలక ఆధారాలతో రెండో ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సిట్

- మొదటి పేజీ తరువాయి

రికార్డు, గూగుల్ టేకౌట్, ల్యాప్ టాప్ లోని వివరాలను ఛార్జ్ షీట్ లో సిట్ అధికారులు పొందుపరిచారు. లిక్కర్ పాలసీ రూపకల్పనలో ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని తెలిపారు. ముడుపులు ఎవరెవరి వద్ద నుంచి ఎంత తీసుకున్నారు? ఎవరెవరికి ఎంత చేరింది? అనే వివరాలను కూడా పేర్కొన్నారు. విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డిలతో ఈ ముగ్గురు ఫోన్ లో మాట్లాడిన వివరాలను కూడా సేకరించినట్టు తెలిపారు. లిక్కర్ సిండికేట్ సమావేశాలకు ధనుంజయ్ రెడ్డి పలుమార్లు హాజరయినట్టు గూగుల్ టేకౌట్ సాక్ష్యాలను అటాచ్ చేశారు. బినామీ పేర్లతో పెట్టుబడులు కూడా పెట్టారని సిట్ అధికారులు తేల్చారు. గత జులై 19న 305 పేజీలతో సిట్ అధికారులు తొలి ఛార్జ్ షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## పులివెందులలో ఓటుకు పది వేలు ఇస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి

ఓటరు స్లిప్పులను పంచాలని పేర్ని నాని కోరారు. రేపు ఒక్కరోజైనా ఎన్నికల కమిషన్ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ క్రమంలో ఉప ఎన్నికల్లో టీడీపీ ప్రలోభాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు వైసీపీ నేతలు వినతి పత్రం అందజేశారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్.. ఢిల్లీలో హైటెన్షన్

- మొదటి పేజీ తరువాయి

సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ సహా పలువురు కీలక నేతలను అరెస్టు చేశారు. ప్రత్యేక బస్సుల్లో వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అరెస్టుల నేపథ్యంలో ఢిల్లీలో హైటెన్షన్ నెలకొంది.లోక్ సభ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఇండియా కూటమి నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ అవకతవకలపై చర్యలు తీసుకోవాలంటూ ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంపై ఒత్తిడి పెంచేందుకు ఈ రోజు విపక్ష కూటమి ఎంపీలంతా ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయానికి మార్చ్ నిర్వహించేందుకు తలపెట్టగా అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు.సంసద్ మార్గ్‌ను బ్లాక్ చేశారు. భేటీకి 30 మందికి అనుమతిస్తామని ఎన్నికల సంఘం ప్రకటించగా.. అందరం కలిసే వెళతామని ఇండియా కూటమి ఎంపీలు పట్టుబట్టారు. పోలీసులు అడ్డుగా పెట్టిన బారికేడ్లు ఎక్కి అవతలకు దూకి రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## నేడు పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక.. ఈసీపై అవినాశ్ రెడ్డి విమర్శలు

- మొదటి పేజీ తరువాయి

పరిస్థితి ఉందని... రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని చెప్పారు. ఓటరుకి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించాలని తెలిపారు. నల్లపరెడ్డిపల్లె, నల్లగొండువారిపల్లె, కొత్తపల్లెలో టీడీపీ నేతలు ఇంటింటికి వెళ్లి ఓటరు స్లిప్పులు తీసుకుంటున్నారని తెలిపారు. ఇంటింటికి వెళ్లి డబ్బులు పంచుతున్నారని, డబ్బులిచ్చి ఓటరు స్లిప్పులను వెనక్కి తీసుకుంటున్నారని మండిపడ్డారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ... ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. నల్లపరెడ్డిపల్లెకి బయటి వ్యక్తులు భారీగా వచ్చారని... వారికి ఈ స్లిప్పులను ఇచ్చి దొంగ ఓట్లు వేయించబోతున్నారని అన్నారు. రిగ్గింగ్ చేసినట్టు కెమెరాల్లో కనిపించకుండా ఇలా ప్లాన్ చేశారని విమర్శించారు. మరోవైపు రేపు ఉదయం నుంచి పులివెందుల జడ్పీటీసీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది.

## ఏపీలో ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి మార్గదర్శకాలు విడుదల...

- మొదటి పేజీ తరువాయి

తాజాగా ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నట్టు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఐదు కేటగిరీల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నట్టు తెలిపింది. ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్టు చెప్పింది. మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చు. తిరుపతి-తిరుమల మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాలకు తిరిగే అంతరాష్ట్ర బస్సు సర్వీసుల్లో కూడా ఉచితం వర్తించదు. సూపర్ లగ్జరీ, ఆల్ట్రా డీలక్స్, సప్తగిరి ఎక్స్ ప్రెస్, స్టార్ లైనర్, ఏసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కండక్టర్లకు బాడీ వోర్న్ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

## చంద్రబాబు, పవన్ అపాయింట్ మెంట్ కావాలని సినీ నిర్మాతలు కోరారు

- మొదటి పేజీ తరువాయి

నిర్మాతల అభిప్రాయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఫిలిం ఛాంబర్, ఫెడరేషన్ మధ్య సమస్యకు చర్చల ద్వారా సమాధానం లభిస్తుందని తెలిపారు. సీఎం, డిప్యూటీ సీఎం అపాయింట్ మెంట్ కావాలని నిర్మాతలు కోరారని... త్వరలోనే ఏర్పాటు చేస్తామని చెప్పామని మంత్రి తెలిపారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధిపై ప్రధానంగా చర్చించామని చెప్పారు. ఏపీలో ఎవరైనా స్టూడియోలు, రీ రికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్లు నిర్మించేందుకు ముందుకు వస్తే ప్రభుత్వం నుంచి కావాల్సిన సహకారం అందిస్తామని తెలిపారు. ఏపీలో ఉన్న ట్యాలెంట్ ను ఉపయోగించుకోవాలని సూచించారు.

## మోదీ ఓట్ల దొంగ కాబట్టే మౌనంగా ఉన్నారు

- మొదటి పేజీ తరువాయి

బీజేపీ కోసం అధికార దుర్వినియోగం చేసిన ఎన్నికల కమిషన్ వైఖరిని ఎండగడతామని చెప్పారు. ప్రజాస్వామ్యమే ఈసీకి ముఖ్యమని భావిస్తే... రాహుల్ గాంధీ లేవనెత్తిన సందేహాలకు బదులివ్వాలని డిమాండ్ చేశారు.

నకిలీ ఓటర్ల జాబితా ఎందుకు తారుమారయిందని షర్మిల ప్రశ్నించారు. డిజిటల్ ఓటర్ జాబితాను ఎందుకు ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతలను ఎందుకు బెదిరిస్తున్నారని ప్రశ్నించారు. బీజేపీకి ఎన్నికల సంఘం ఏజెంట్ గా మారిందా? అని నిలదీశారు. దొడ్డిదారిలో గెలుపు కోసం ఎన్నికల కమిషన్ నే బీజేపీ కలుషితం చేసిందని షర్మిల మండిపడ్డారు. స్వతంత్ర వ్యవస్థ అయిన ఈసీ బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారిందని, ఆర్ఎస్ఎస్ లాంటి అనుబంధ సంస్థల జాబితాలో చేరిందని విమర్శించారు. మోదీ ఓట్ల దొంగ కాబట్టే మౌనంగా ఉంటున్నారని అన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# పిజిఆర్ఎస్ కు 96 అర్జీలు




## జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

**కురుపాం /పార్వతీపురం,పెన్ పవర్, ఆగష్టు 11:**పిజిఆర్ఎస్ కు 96 అర్జీలు అందాయి. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోబిక, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, డిఆర్డిఏ పిడి ఎం సుధారాణితో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో ఏ ఒక్క అర్జీదారుడు అసంతృప్తి చెందకూడదని కలెక్టర్ అన్నారు. అర్జీదారుని సౌకర్యం కొరకు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో దాతల సహాయంతో ఉచిత భోజనం ఏర్పాటు చేసామని, ప్రతీ అర్జీదారుడు భోజనం చేసి వెళ్లాలని సూచించారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఈ ఉచిత భోజన కార్యక్రమంలో పాలు పంచుకోవాలని కోరారు.

పిజిఆర్ఎస్ కు వచ్చిన వినతుల్లో కొన్ని...

పార్వతీపురం మండలం తాళ్లబురిడి గ్రామానికి త్రాగునీరు సరిగ్గా రావడం లేదని, వచ్చిన నీటిలో కాలువ నీరు కలిసిపోతుందని, నీటిని తాగడం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తమ గ్రామానికి త్రాగునీటి సదుపాయాన్ని అందజేయాలని, గ్రామంలో ఉన్న వారు జ్వరాలు, విరోచనాలు, ఒళ్ళు నొప్పులతో బాధపడుతున్నారని సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసి గ్రామ ప్రజలను కాపాడాలని గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు.

సంగంవలస పరిధిలో గల సర్వే నంబర్ 426- 1,3 లో గల ప్రభుత్వ డి-పట్టా భూములను గత 45 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నామని వేరే వారు ఆ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని భూమిని సర్వే చేసి డి-పట్టాలు మంజూరు చేయాలని పెదబొండపల్లి గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు.

పాచిపెంట మండలం తాడూరు, శీల గ్రామానికి చెందిన 31 మంది రైతులు గత 30 సం౹౹లుగా సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు మంజూరు చేయాలని టి. పార్వతి, ఇతరులు వినతి పత్రం సమర్పించారు.

తమ హౌస్ మ్యాపింగ్ లో ఇద్దరు వేరే వ్యక్తులు చేరారని హౌస్ మ్యాపింగ్ నుండి వారిని తొలగించాలని సీతానగరం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎ. శ్రీధర్ కలెక్టర్ కు అర్జీ అందించారు.

కెమిశిల గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 50-4,51,52-4,52-5 లో జిరాయితి భూమి కి 1- బి, అడంగల్ ఇప్పించాలని కొమరాడ మండలం లాబేసు గ్రామానికి చెందిన ఎం. భారతమ్మ దరఖాస్తులో కోరారు.

వీరఘట్టం మండలం బొడ్లపాడు గ్రామానికి చెందిన పి.సంతోష్ కుమారి అంగవైకల్యంతో బాధపడుతున్నానని ప్రభుత్వం బ్యాటరీ చార్జింగ్ సైకిల్, నడవడానికి వీలుగా చంక కర్రలు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు.

కవిరిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో ఎల్.పి నెంబర్ 1065 సర్వేనెంబర్ 68-2 లో 0.47 సెంట్లు జిరాయితీ మెట్ట భూమిని ఆన్లైన్లో నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకం 1-బి జారీ చేయాలని ఆర్. శ్రీరాముని నాయుడు దరఖాస్తు అందజేశారు.

పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామానికి చెందిన డి.రవి రైతు భరోసా మంజూరు చేయాలని కోరారు.

సాలూరు మండలం గంజాయిబద్ర గ్రామానికి చెందిన జి.తీలుసు అన్నదాత సుఖీభవ పథకంకు సంబందించిన డబ్బులు పడలేదని, డబ్బులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, ఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ కె మల్లిఖార్జున రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.నాగభూషణ రావు, ఆర్ బి ఎస్ కె ప్రాజెక్టు అధికారి డా టి జగన్మోహన రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి వి ఎస్ నగేష్, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మథ రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా సహకార అధికారి పి శ్రీరామ మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి పి లక్ష్మణ రావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా.టి కనకదుర్గ, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఆర్ కృష్ణ వేణి, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఇ అప్పన్న, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం అమలుపై సమీక్షించారు

### బంగారు కుటుంబాలు, వారి మార్గదర్శకుల గుర్తింపును వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, ఆగస్టు 11** :బంగారు కుటుంబాలు, వారి మార్గదర్శకుల గుర్తింపును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా ,మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పి 4-బంగారు కుటుంబం కార్యక్రమం పురోగతి ని, ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛంద మద్దతు ద్వారా పేదరి కం లేని సమాజాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్న %ూ%4- బంగారు కుటుంబం కార్యక్రమా న్ని విజయవంతం చేసి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచటానికి కృషి చేయాల న్నారు. ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా కుటుం బాలకు సకాలంలో మద్దతు మరియు మార్గదర్శ కత్వం లభించేలా బంగారు కుటుంబాల ఎంపిక ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లో కి తీసుకు వెళ్ళి దిగ్విజయం చేయాలని సూచిం చారు. వినియోగదారులకు విద్యుత్ ఖర్చులను తగ్గించడమే ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం లక్ష్య%శీ% కనుక ప్రతి కుటుంబం ఈ పథకం నుండి ప్రయోజనం పొందేలా విస్తృత ప్రచారం మరి యు అవగాహన ప్రచారాలను నిర్వహించాలని ఆమె అధికారులను కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మీయత వ్యవస్థబద్ధత కలిపిన పాలన.

### అరకులో ఆది కర్మయోగి అభియాన్.

**అరకులోయ పెన్ పవర్ 11:** పట్టణంలో ఆది కర్మయోగి అభియాన్ శిక్షణాలో సోమవారం అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పాల్గొన్నారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆది కర్మయోగి ప్రాజెక్టు మేనేజర్ మాట్లాడుతూ గిరిజన అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఆది కర్మయోగి ఉపయోగాలను వివరించారు.ఆది కర్మయోగా అనేది భారత ప్రభుత్వం (గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ) ప్రారంభించిన జాతీయ స్థాయి కార్యక్రమం. దీని ముఖ్య ఉద్దేశ్యం గిరిజన ప్రాంతాల్లో గ్రామ స్థాయి నాయకత్వాన్ని పెంపొందించడం ప్రజా కేంద్రిత పాలనను బలోపేతం చేయడం.దేశవ్యాప్తంగా 20 లక్షల గిరిజన గ్రామ స్థాయి ( ఫంక్షనరీలను తయారు చేసి, అభివృద్ధి పనులు గ్రామం వరకు చేరేలా చూడటం.పాలనలో భాగస్వామ్యం - గిరిజన సంప్రదాయాలు, సంస్కృతి, అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం. ప్రభుత్వ శాఖల సమన్వయం - గిరిజన వ్యవహారాలు, గ్రామీణాభివృద్ధి, మహిళా %ఽ% శిశు అభివృద్ధి, జలశక్తి, విద్య, అటవీ శాఖలతో కలసి పని చేయడం.

**శిక్షణ %ఽ% సామర్థ్య వృద్ధి.**




ప్రాంతీయ ప్రాసెస్ ల్యాబ్‌లు రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ.రాష్ట్ర ప్రాసెస్ ల్యాబ్‌లు జిల్లా మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ.ఆ తరువాత గ్రామ స్థాయి కార్యకర్తలకు శిక్షణ.సంబంధిత పథకాలు - (ప్రధాన్ మంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్), వంటి పథకాలతో అనుసంధానంగా ఉంటుందనీ. ముఖ్య ఉద్దేశ్యం.గిరిజన ప్రాంతాల్లో స్థానిక నాయకులను తయారు చేసి, వారు ప్రభుత్వ పథకాలు, సదుపాయాలు ప్రతి కుటుంబానికి చేరేలా చూడటం.ఆత్మీయత ం వ్యవస్థబద్ధత కలిపిన పాలన అందించడం.వికసిత భారత్ నిర్మాణంలో గిరిజన సమాజాన్ని భాగస్వామ్యం చేయడం.సరళంగా చెప్పాలంటే - ఆది కర్మయోగా అనేది గిరిజన సమాజానికి వారి సొంత నాయకత్వంతో అభివృద్ధి, సదుపాయాలు అందించడానికి రూపొందించిన పెద్ద ఉద్యమం అని వారు తెలిపారు.

# నషా ముక్త అభియాన్ కార్యక్రమాలపై యువతకు విస్తృతంగా అవగాహన



- నులిపురుగుల నివారణ దిశగా చర్యలు
- సచివాలయాల వారీగా పీ-4 మ్యాపింగ్ ప్రక్రియ
- అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఆల్బండోజల్ మాత్రలు అందజేయాలని
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, ఆగస్టు 11** :ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సచివాలయాల వారీగా పీ-4 మార్గదర్శుల మ్యాపింగ్ ప్రక్రియను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పీజీఆర్ఎస్ లో భాగంగా అధికారులను ఆదేశించారు. ఇది పూర్తిగా స్వచ్ఛంద కార్యక్రమమని ఎవరిపైనా ఒత్తిడి లేదని, దానికనుగుణంగానే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. నగర పరిధిలో ఉన్న అన్ని సచివాలయాల్లో 10 మంది మార్గదర్శుల ను గుర్తించి బంగారు కుటుంబాలకు అనుసంధా నం చేయాలని సూచించారు. ఆసక్తి కలిగిన పారిశ్రామికవేత్తలు, ఇతర వ్యాపారాల నిర్వాహ కులు మండలాలను దత్తత తీసుకునేలా ప్రోత్స హించాలని, వారికి పూర్తి సహాయ, సహకారా లు అందజేయాలని అధికారులను ఆదేశించా రు. ఇప్పటికే దివీస్ అధికారులు మండలాన్ని దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చారని, గాజువాక, పెదగంట్యాడ, గోపాలపట్టణం, ముల గాడ మండలాలను ఆయా ప్రాంతాల పరిధిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీలు దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలని, తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.నులిపురుగుల నివార ణ దిశగా చర్యలు చిన్నారుల ఆరోగ్యంపై దుష్ప రిణామాలు చూపే నులిపురుగుల నివారణ దిశగా చర్యలు చేపట్టాలని, మంగళవారం డీవార్మింగ్ డేను పురస్కరించుకొని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఆల్బండోజల్ మాత్రలు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. వైద్య సిబ్బంది సమక్షంలో మాత్రలు వేయాలని చెప్పారు. 1-2 సంవత్సరాల వయసు వారికి అర మాత్ర, 3-19 సంవత్సరాల వరకు గల విద్యార్థులకు ఒక మాత్ర.. భోజనం తర్వాత వేయాలని సూచించారునషా ముక్త్ అభియాన్ కార్యక్రమాలపై విస్తృత అవగాహన,జిల్లాను మాదక ద్రవ్య రహితంగా మార్చేందుకు గాను నషా ముక్త అభియాన్ కార్యక్రమాలపై యువత కు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచిం చారు. 13వ తేదీన నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, కళాశాల్లో యువత చేత ప్రతిజ్ఞ చేయించాలని చెప్పారు. యువత పెడదారి పట్టకుండా ముందుగానే అడ్డుకోవాలని, దానికి తగిన కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాలని సూచించారు. యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని హితవు పలికారు. అనుకోని రీతిలో మాదక ద్రవ్యాల ఉచ్చులో పడిన వారు పునరావాస కేంద్రాలను సంప్రదించటం ద్వారా సేవలు పొందవచ్చ న్నారు. నషా ముక్త్ 14446, ఈగల్ 1972, టెలీ మానస్ సెంటర్ 1933 టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించటం ద్వారా సమాచారం అందజేయ వచ్చని, సహాయం పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో జాయింట్ కలెక్టర్ కె. మయూ ర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మా గ్రామాలకు నల్లరాయ క్వారీ వద్దు..!




- కొట్నపల్లి క్వారీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా బాధిత గ్రామాల ఏకగ్రీవ తీర్మానం.
- ఇప్పటికే నల్లరాయ క్వారీ ఓ గుణపాఠం నేర్పించింది. గ్రామ ప్రజలు

**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 11** అల్లూరి సీతారామరాజు జిల్లా, హుకుంపేట మండలం:

కొట్నాపల్లి పంచాయితీ,గ్రామ ప్రజలు తమ గ్రామ పరిధిలో జరుగుతున్న క్వారీ కార్యకలాపాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, వాటిని తక్షణమే ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదమైందని.గ్రామస్థుల ఆరోపణలు

గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రారంభంలో 3 సంవత్సరాల పాటు మాత్రమే క్వారీ పనిచేస్తుందని భరోసా ఇచ్చి భూ యజమానుల నుండి సంతకాలు తీసుకున్నారని, కానీ ఇప్పుడు కాలపరిమితి ముగిసిన తర్వాత కూడా కార్యకలాపాలు కొనసాగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు.తరువాత కాల వ్యవధి 5 సంవత్సరాలు, ఆపై 10 సంవత్సరాల అగ్రిమెంట్‌గా మారిందని, ఈ ప్రక్రియలో కొందరి వ్యక్తుల సంతకాలు కూడా దొంగ గా ఫోర్జరీ. చేయబడ్డాయని గ్రామస్థులు ఆరోపించారు

**క్వారీ ప్రభావం వల్ల గ్రామస్థులు పేర్కొన్న నష్టాలు ఎన్నో.**

ఆరోగ్య నష్టం: గాలి మరియు శబ్ద కాలుష్యం పెరిగి, పెద్దలు, చిన్నపిల్లలు, గర్భిణులు శ్వాస కొస సమస్యలు తదితర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు, బ్లాస్టింగ్ వల్ల ఇళ్ల గోడలకు బీటలు, పగుళ్లు వస్తున్నాయి, భూగర్భజలాల తగ్గుదల, వ్యవసాయ భూముల పాడువుతున్నాయని, అలాగే అడవి ప్రాంతాలు, జంతు జాతులు నశించడంబీ చెరువులు, నీటి మూలాలు నాశనం కావడం జరుగుతుంది , సామాజిక నష్టం కూడా ఎంతో జరుగుతుంది మరియు గ్రామస్థుల ఐక్యత కూడా దెబ్బతినడం, అధికార వ్యవస్థపై నమ్మకం లాంటివి తగ్గిపోతుందని గ్రామస్తులు అన్నారు .

**బాధితుల డిమాండ్లు:-**

గ్రామ ప్రజలు స్పష్టంగా తమ డిమాండ్లను మీడియా ద్వారా వెల్లడించారు,క్వారీని శాశ్వతంగా మూసివేయాలి,భూములను మునుపటి స్థితికి తీసుకువచ్చి యజమానులకు అప్పగించాలి,ఆరోగ్య, ఆస్తి నష్టాలకు సరైన నష్ట పరిహారం చెల్లించాలి.దొంగ సంతకాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి, భవిష్యత్తులో గ్రామ అంగీకారం లేకుండా ఏ పరిశ్రమలకు అనుమతి ఇవ్వకూడదు,అధికారుల స్పందన గ్రామస్థుల ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్, సంబంధిత మైనింగ్ అధికారులు స్పందించాలి, లేనియెడల గ్రామస్థుల పోరాటం మరింత ఉధృతమవుతుందని స్థానిక బాధిత ప్రజలు హెచ్చరించారు.

# పీఎం జన్ మాన్ లబ్ధిదారులకు జమ కాని సొమ్ము..!

### పునాదులు నిర్మించుకున్నప్పటికీ జమ కాని సొమ్ము



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు11 :** పీఎం జన్ మాన్ పథక హౌసింగ్ లబ్ధిదారులకు టెక్నికల్ శాపం వెంటాడడంతో వీరు పునాదులు నిర్మించుకుని నెలలు గడుస్తున్నప్పటికీ వారి ఖాతాల్లో సొమ్ము జమ కాలేదు. మండలంలోని వివిధ గ్రామాల్లో సుమారు 230 మంది లబ్ధిదారులు పీఎం జన్మన్ పథకంలో భాగంగా పక్కా ఇళ్ళు నిర్మించుకునేందుకు ఇప్పటికే హౌసింగ్ శాఖ నిబంధనల ప్రకారం పునాదులు నిర్మాణం పూర్తి చేశారు. అయితే వీరిలో సుమారు 90 మంది పీఎం జగన్ హౌసింగ్ లబ్ధిదారులకు వారి ఖాతాల్లో సొమ్ము జమ కాలేదు. ఈ విషయమై హౌసింగ్ అధికారి గోవిందు ను వివరణ కోరగా :- 230 మంది లబ్ధిదారులకు గాను 90 మంది లబ్ధిదారుల పేర్లు టెక్నికల్ సమస్యతో డిస్ప్లే కావడం లేదని, ఈ కారణం తోనే వారికి పేమెంట్లు నిలిచిపోయాయని, ఈ సమస్యను ఉన్నతాధికారులకు విన్నవించామని వివరించారు. కాగా పునాదులు నిర్మించుకున్న తమకు త్వరితగతిన పేమెంట్లు అందజేయాలని ఇటీవల కొంతమంది లబ్ధిదారులు ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేశారు. తొలి దశ పేమెంట్లు తమకు అందజేస్తే, తాము త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకుంటామని లబ్ధిదారులు కోరుతున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం...



**కురుపాం, పెన్ పవర్, ఆగస్టు-11,**మండలంలోని మంగళవారం అనగా 12 .08 2025 తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్ శాఖ డీ ఈ ఎం. రాజేంద్ర ప్రసాద్, ఏఇ కోటేశ్వర రావు లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పార్వతీపురం నుండి కురుపాం వచ్చు 33 కే.వి లైన్లో చెట్టుకొమ్మలు తొలగించుటకు అలాగే ఆర్ డి డి ఎస్ పనులు చేయుటకు గాను విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# అశుతోష్, యశ్వంత్ సేవలు ప్రశంసనీయం..





● మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్..

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఆగస్టు 11 :** పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ గా అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ గా సి యశ్వంత్ కుమార్ రెడ్డి సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. బదిలీ అయిన ఇద్దరి అధికారులను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇరువురి అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేశారని అన్నారు. ప్రతి అంశం పైన నిశితంగా చర్యలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు. తమ పరిధిలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి మెరుగైన మార్గాలను అన్వేషించారని చెప్పారు. వైద్య, ఆరోగ్య, విద్యారంగాల్లో వారు ప్రత్యేకమైన చొర తీసుకున్నారని అన్నారు.

**జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక మాట్లాడుతూ ఇరువురి అధికారులు తమ పరిధిలో ఉత్తమ సేవలను అందించారని చెప్పారు.**

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, ఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ కె మల్లిఖార్జున రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.నాగభూషణ రావు, ఆర్ బి ఎస్ కె ప్రాజెక్టు అధికారి డా టి జగన్మోహన రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి వి ఎస్ నగేష్, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మథ రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా సహకార అధికారి పి శ్రీరామ మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి పి లక్ష్మణ రావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా.టి కనకదుర్గ, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఆర్ కృష్ణ వేణి, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఇ అప్పన్న, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పెదవలసను మండల కేంద్రంగా ప్రకటించాలి





సర్పంచ్ పి కృష్ణవంశీ,జనసేన పార్టీ నేతల విజ్ఞప్తి

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 11:**అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలానికి చెందిన పెదవలస పంచాయతీని మండల కేంద్రంగా ప్రకటించాలని పంచాయతీ సర్పంచ్ పి. కృష్ణవంశీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెదవలస ప్రాంతం చుట్టూ ఉన్న లక్కవరపేట, సంకాడ, దేవరపల్లి, దామనాపల్లి వంటి పంచాయతీలకు ఈ ప్రాంతం అభివృద్ధికి సువర్ణ అవకాశాలు కలిగిస్తుందని అన్నారు. పెదవలస సుమారుగా 15 కిలోమీటర్ల పరిధిలోని సుమారు 60 గ్రామాలకు కేంద్రబిందువుగా నిలుస్తోందని, అన్ని రకాల సదుపాయాలతో ముందంజలో ఉన్న ప్రధాన గ్రామంగా ఇది పేరొందిందని తెలిపారు. బ్రిటిష్ కాలం నుంచీ చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ గ్రామం, అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో జరిగిన స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం పెదవలసలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలు, ఇండియన్ బ్యాంక్, పోలీస్ స్టేషన్, ఫారెస్ట్ ఆఫీస్,ఐటీడీఏ కాఫీ డిపార్ట్మెంట్, పశు వైద్యశాల, గ్రంథాలయం, పోస్ట్ ఆఫీస్, జీసీసీ గోడౌన్, సచివాలయం, మోడల్ సంత, కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ వంటి అనేక సదుపాయాలు ఏర్పాటయ్యాయి. 1986లో ఏర్పాటు చేసిన మోడల్ సంత ఆదివాసీ మరియు మైదాన ప్రాంతాల ప్రజలకు మధ్య వ్యాపార మార్గంగా నిలిచిందని, రోజూ వందలాది మంది ప్రజలు పెదవలసకు వచ్చి పోతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో పెదవలసను కొత్తగా మండల కేంద్రంగా ప్రకటిస్తే ప్రాంతీయ సమతుల్యత, వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పి. కృష్ణవంశీ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చప్పగడ్డ ఆనంద్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, పెదవలస జనసేన అధ్యక్షుడు వీరోజి త్రిమూర్తులు,వార్డు సభ్యులు గుంట త్రినాథ్, జనసేన పార్టీ నాయకులు వంతల బాలు, దొర బాబు తదితరులు పాల్గొన్నారు.

# కురుపాం పి. ఏ. సి.ఎస్.ఛైర్మెన్ గా కిషోర్ ప్రమాణ స్వీకారం..

కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ ప్రభుత్వ విప్ , కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి, రాష్ట్ర కార్యదర్శి విరేష్ దేవ్...







**కురుపాం, పెన్ పవర్, ఆగస్టు -11:**కురుపాం నియోజకవర్గం, కురుపాం మండల పి. ఏ. సి.ఎస్. చైర్మన్ గాడోల్లు కిషోర్ మరియు సభ్యులు గా కర్రి సత్యం నాయుడు ( కురుపాం) ,తంగుడు సత్యన్నారాయణ (పూతిక వలస) లు కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జదీశ్వరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి విరేష్ ఆధ్వర్యంలో సోమవారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సంధర్భంగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన చైర్మెన్ కిషోర్ మాట్లాడు తూ పి. ఏ.సి.ఎస్.అభివృద్ధికి అందరి సహాయ సహకారాలు తో అభివృద్ధి పథంలో నడిపేందుకు,రైతులకు సేవలు అందించెందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పి. ఏ. సి.ఎస్. సిబ్బంది టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొయ్యూరు ఎంఈఓ-2 గా ప్రసాద్



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 11 :** కొయ్యూరు ఎంఈఓ -2 గా ప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతవరకు బాలారం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఎంఈఓ-2 గా తీయనించడంతో ఈ మేరకు ప్రసాద్ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రసాద్ మాట్లాడుతూ... కొయ్యూరు మండలంలో అన్ని పాఠశాలల్లో పర్యటిస్తానని విద్యాభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ కు ఎంఈఓ రాంబాబు, సిఆర్పిలు పలువురు ఉపాధ్యాయులు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గిరిజన విద్యార్థుల ప్రాణాలు కాపాడండి




● గిరిజన సంఘాల వినతి
● అమరావతి లో గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్ ను కలిసిన గిరిజన సంఘాల నాయకులు...

**కురుపాం, పెన్ పవర్, ఆగస్టు - 11:**గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహల్లో గతంలో పనిచేసిన "ఆదివాసీ ఆరోగ్యం "సిబ్బందిని నియమించి గిరిజన విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని. గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం, గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు కోరారు.

ఈ మేరకు సోమవారం అమరావతి సచివాలయం లో

గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి ఎం ఎం నాయక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్బంగా నాయకులు పాలక రంజిత్ కుమార్, పల్ల సురేష్, ఆరిక చంద్ర శేఖర్ లు మాట్లాడుతూ. గురుకుల, ఏకలవ్య, కస్తూరిబా, జ్యోతి రావు పూలే విద్యా సంస్థల్లో ఏ ఎన్ ఏం లు ఉన్నారని, ఒక్క గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహల్లోనే వైద్య సిబ్బంది లేరని వివరించారు. దీంతో ప్రతీ యేటా గిరిజన విద్యార్థులు మృతి చెందు తున్నారని వివరించారు.

అలాగె

పార్వతీపురం, సీతంపేట ఐటిడిఎ లను కొనసాగించాలని, పాలక వర్గ సమావేశాలు ఏర్పాటు చేసి గిరిజన సంక్షేమ, ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేసారు.

నాయకులు గణేష్, శ్రీ రంజని, సుభాషిణి, నిర్మల, సత్యవతి, సంతోషి పాల్గొన్నారు....

# ఎంపీపీ ఆధ్వర్యంలో వంచుల వైసిపి గ్రామ కమిటీ ఎన్నిక





వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షునిగా అరడా సత్తిబాబు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయితీ వైసీపీ గ్రామ కమిటీని ఎంపీపీ బోయిన కుమారి, వైసీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్, అసెంబ్లీ వాణిజ్య విభాగం వైసిపి అధ్యక్షులు వనపల రాజేష్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వంచుల పంచాయతీ వైసిపి అధ్యక్షునిగా అరడ సత్తిబాబును ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యక్షులుగా కంకిపాటి శ్రీనివాస్ పడాల్, చల్లంగి సుదర్శన్, రీమేల కృష్ణంరాజు, వంతల చిన్నబ్బాయి. కార్యవర్గ సభ్యులుగా బూడిద జానకిరావు,కొర్ర రఘునాథ్, చల్లంగి దామోదర్,మర్రి దేవి. రైతు విభాగం అధ్యక్షులుగా సాగిన లక్ష్మణరావు, పాంగి రాము, కొర్ర తెలన్న, రీమేల శేఖర్, బత్తుల బంగారాజు. మహిళా విభాగం అధ్యక్షులుగా పొత్తూరు సుజాత, కార్యవర్గ సభ్యులుగా గెమ్మెల మీనాక్షి, వంతల చిలకమ్మా, కొర్ర సుహాసిని, కొర్ర మైనా లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, వైసిపి నాయకులు ,లొంజా గణపతి, పొత్తూరు గంగరాజు,పాతూను లక్ష్మణ్, గెమ్మెల జోగిరాజు, జర్త బాలన్న తదితరులు పాల్గొన్నారు.

# వంచుల పంచాయితీలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం.



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ చామ గడ్డ గ్రామంలో ఎంపీపీ బోయిన కుమారి, మండల వైసిపి అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, పాడేరు నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపల రాజేష్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు అరడ సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, వైసీపీ సీనియర్ నాయకులు పొత్తూరు గంగరాజు,పాతూను లక్ష్మణ్, గేమ్మెల జోగిరాజు,లొంజా గణపతి, జర్త బాలన్న, చల్లంగి శ్రీధర్, కంకిపాటి శ్రీనివాస్ పడాల్, చల్లంగి సుదర్శన్, రిమెల కృష్ణంరాజు, వంతల చిన్నబ్బాయి, పొత్తూరు సుజాత ఇతర వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# జీసీసీ చైర్మన్ కు కలిసిన గుత్తుల పుట్టు మండలం సాధన కమిటీ.

**పాడేరు,పెన్ పవర్, ఆగష్టు 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధిలో పెదబయలు, హుకుంపేట పాడేరు మండలాలలో ఉన్న 16 గ్రామా లు గుత్తుల పుట్టు నూతన మండలంగా చేసి చేర్చాలని కోరుతూ గుత్తులు పుట్టు మండల సాధన కమిటీ రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన మండలాల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసిన నేపథ్యంలో తమకు అందుబాటులో ఉన్న గుత్తుల పుట్టు లో మండలం ఏర్పాటుచేసి తమ గ్రామాలు చేర్చాలని కోరారు. తమ వినతిని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించి తమ వినతిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తుల పుట్టు మండల సాధన కమిటీ గౌరవ అధ్యక్షులు పి సూర్య రావు, కన్వీనర్ లు వంతాల రాంబాబు కించురు సర్పంచ్ దుసురు సన్యాసిరావు ఎంపీటీసీ గుత్తుల పుట్టు గుత్తులపుట్టు సాధన కమిటీ ప్రధాన సలహాదారులు



వంతాల సూరిబాబు మణుగూరు బాబూజీ కురబోయిన విశ్వనాథం బోనంగి బెన్నయ్యపాడల్ సీదరి చిన్నబాబు సొమెలి మత్యకొండబాబు తంగుల మహేష్ నాగేశ్వరరావు మహేష్ బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలనకు అందరూ సహకరించాలి...

**పాడేరు, పెన్ పవర్,ఆగష్టు 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధి 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో బాగంగా ఈ నెల 12 న జిల్లాలో ఉన్న 2-19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థినీ, విద్యార్థులందరికి అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి విశ్వేశ్వర నాయుడు తెలియజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 3214 అంగన్ వాడి కేంద్రాలు, 3124 ప్రభుత్వ పాఠశాలలు, 82 ప్రైవేటు పాఠశాలలు, 46 జూనియర్ కాలేజిలు మరియు 16 ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, నర్సింగ్ కాలేజీలలో 2 -19 సంవత్సరాల వయస్సు గల మొత్తం 3,16,754 మంది అర్హులైన చిన్నారులు విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారని, పి.హెచ్.సిలలో 3,85,469 అల్బెండజోల్ మాత్రలను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలియజేసారు. ఆశ్రమ హాస్టల్ లలో వంట చేసే 16,720 మంది సిబ్బంది కూడా ఈ దఫా ఒక అల్బెండజోల్ నులి పురుగుల నిర్మూలన మాత్రలు వేసుకోవాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 4321 టీమ్ లను ఏర్పాటుచేసి 336 మంది పర్యవేక్షణ సిబ్బందిని నియమించడం జరిగిందని వీరి ద్వారా వైద్యాధికారులు పర్యవేక్షిస్తూ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం విజయవంతం చేయడం జరుగునని తెలియజేసారు.నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలబాలికలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని



నులిపురుగుల వలన రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం మున్నగు లక్షణాలు ఉంటాయని అన్నారు. అల్బెండజోల్ మాత్రల వలన ఏ విధమైన అనర్థాలు ఉండవని, ఏ విధమైన ఆరోగ్య సమస్యలు తలెత్తినా తక్షణమే అందుబాటులో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ నెల 12 న అర్హులైన చిన్నారులకు విద్యార్థినీ విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలన మాత్రలు పంపిణి చేయడం జరుగునని, అనివార్య కారణాల వలన చిన్నారులు, విద్యార్థినీ విద్యార్థులు ఎవరైనా స్కూల్ కి రాకపోయినా మాత్రలు తీసుకోక పోయిననూ వారికి మాప్ అప్ రౌండ్ ద్వార తేది 20.08.2025 న మాత్రలు పంపిణీ చేయడం జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య, శాఖాధికారి డా. టి విశ్వేశ్వర నాయుడు, ఆర్.బి.ఎస్.కె ఆంధ్ర రాష్ట్ర ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ యం. రమేష్ బాబు, జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి (ఎన్.హెచ్.ఎం), జిల్లా కుష్టు వ్యాధి, ఎయిడ్స్ మరియు టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ ఎం. కిరణ్ కుమార్ అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి యన్ ప్రతాప్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు నెలల్లో సుమారు 6000 సర్టిఫికెట్స్ జారిచేసిన తాసిల్దార్ సిబ్బంది

**చోడవరం పెన్ పవర్ ఆగష్టు 11:** చోడవరం మండలం తాసిల్దార్ కార్యాలయంలో గడిచిన రెండు నెలలుగా కుల, ఆదాయ, నివాస దృవాపత్రాలు రోజుకు 80 కు పైబడి సర్టిఫికెట్లు అంటే రెండు నెల మొత్తమ్ మీద 6000 సర్టిఫికెట్స్ అభ్యర్థులకు అందించటం జరిగింది, వీటితోపాటు ఇండియన్ ఆర్మీ ఓపెన్ ర్యాలీ నిమ్మితం డోమిస్టియల్, రెసిడెన్సీయల్ దృవా పత్రాలు 200 లుకు పైచిలుకు అందించటం జరిగింది అధికారులు ఫిల్డ్ విచారణ కొరకు వెళ్లిన అక్కడకు కూడా అభ్యర్థులు అవసరనిమ్మితం వెళితే ఫిల్డులోనే పత్రాలు తనిఖీ చేసి సర్టిఫికెట్స్ జారిచేయటం పట్ల తాసిల్దార్, ఆర్ ఐ,



డిప్యూటీ తాసిల్దార్ల పైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తపరుస్తున్నారు

# రామ్ కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.







**పరవాడ (పెన్ పవర్) ఆగష్టు 11:** రామ్ కీ ఫౌండేషన్ 19 వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం విశాఖ ఫార్మాసిటీ హబ్ లో విశాఖ ఫార్మసిటీ సహకారంతో రోటరీ క్లబ్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ చైర్మెన్ కే. శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో అవసరమయ్యే మేరకు రక్తదాన కేంద్రంలలో రక్తం లభించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లా లలో గర్భిణీ లు ప్రసవ సమయం లో రక్తం అందక చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ సమస్య ను అధిగమించాలి అంటే ప్రతి ఒక్క పౌరుడు సంవత్సరానికి కనీసం మూడు సార్లు రక్త దానం చేయాలన్నారు. ఈ సందర్భం గా ప్రతి సంవత్సరం రక్తదాన కార్యక్రమం చేపడుతున్నందుకు రామ్ కీ ఫౌండేషన్ వారిని ఈ సందర్భంగా అభినందనందించారు . ఈ కార్యక్రమంలో రామ్ కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కే శ్రీకాంత్ ,విశాఖ ఫార్మసిటీ హెచ్ ఆర్ భరత్ కుమార్, రామ్ కీ ఫౌండేషన్ సిబ్బంది, విశాఖ ఫార్మాసిటీ సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ రక్తదాన శిబిరంలో 90 మంది పాల్గొని 81 మంది రక్తదానం చేశారు.

# అన్న క్యాంటీన్ భవనం కొరకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్



**కురుపాం, పెన్ పవర్, ఆగస్టు-11:**
కురుపాం నియోజకవర్గ కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ కి సమీపంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు కు సోమవారం నాడు ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శంకుస్థాపన చేశారు. అన్న క్యాంటీన్ పూర్తయితే నియోజకవర్గ కేంద్రానికి వివిధ పనుల మీద వచ్చే ప్రజలు తక్కువ ఖర్చుతో భోజనం చేయవచ్చని అన్నారు. నాలుగు నెలల్లో అన్న క్యాంటీన్ ను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కురుపాం లో హర్ ఘర్ తిరంగా ర్యాలీ...



**కురుపాం, పెన్ పవర్, ఆగస్టు -11:** హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం. కుమారస్వామి గారి ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతి గౌరవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు మన దేశాన్ని మన జెండాన్ని గౌరవాన్ని నిలబెడుతూ దేశభక్తి కలిగివుండాలన్నారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -1,2 ప్రోగ్రాం అధికారులు రామ్మోహన్, ఎం.రమేష్ కుమార్ , అధ్యాపకులు విద్యార్డులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో అందుబాటులోనికి ఆధార్ కేంద్రం




**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు11:** ఎట్టకేలకు మరలా మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ అందుబాటులోనికి వచ్చింది. గత కొంతకాలంగా మండల కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగిన ఆధార్ సెంటర్ ఇటీవల కొద్ది రోజుల క్రితం మూతపడిన విషయం తెలిసిందే. దీనితో వినియోగదారులు ఆధార్ సేవలకై దూరప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. అయితే మరలా మండల కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయంలోనే ఆధార్ కేంద్రం పునరుద్ధరింపబడడంతో వినియోగదారులకు ఆధార్ సేవలు అందుబాటులోనికివచ్చినట్టయింది

# అడ్వైజరీ కమిటీ ఏర్పాటుతో కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు.

**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 11.పెన్ పవర్.** కాంగ్రెస్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీని(ఏఐసిసి ) అధిష్టానంఏర్పాటు చేస్తూ రాష్ట్రపార్టీ ఇంచార్జి బి.మాణిక్యం ఠాగూర్ కమిటీ చైర్మన్ గా రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలమ్మతో సహా 24 మందిని సభ్యులుగా నియమించటం పట్ల కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో- ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ.ఇందులో పార్టీ సీనియర్ నేతలైన మాజీ కేంద్రమంత్రులు,పార్లమెంటు సభ్యులు,శాసనసభ్యులు ఎం.ఎం పల్లంరాజు,జే.డి శీలం,ఎన్.రఘువీరారెడ్డి,కొప్పు ల రాజు,గిడుగు రుద్రరాజు,మస్తాన్ వలీ,కేవిపి రామచంద్రారావు,చింతా మోహన్,కే.బాపిరాజు,జీ.వి హర్ష కుమార్, ఎన్.తులసి రెడ్డి,కిల్లి కృపారాణి మున్నగు సమర్థవంతమైన నాయకులు ఉండడం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి శుభపరిణామముగా ఆయన పేర్కొన్నారు.

కాగా,ఇందుకు తగ్గట్టు కాంగ్రెస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా కేంద్ర మాజీమంత్రి జె.డి శీలం,మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీ వంటి సుశిక్షితులైన నాయక గణాన్ని నియమించటం మూలంగా ఏపీలో కాంగ్రెస్ పార్టీ అనతి కాలంలోనే పునర్వైభవాన్ని సంతరించుకోనున్నట్లు చిన్నారావు ఆశాభావం వ్యక్తీకరించారు.



## దళిత రైతుల ఉద్యమంపై స్పీకర్ స్పందించాలి



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగస్టు 11) :** మాకవరపాలెం మండలం జి. కోడూరు సర్వే నెం. 332లోని క్వారీ రద్దు చేయాలని దళితరైతులు చేస్తున్న ఉద్యమంపై స్పీకర్ స్పందించాలని వారు డిమాండ్ చేశారు. దళిత రైతులు నర్సీపట్నం ఆర్‌డిఓ కార్యాలయం వద్ద చేస్తున్న నిరాహార దీక్షలు 20వ రోజుకు చేరుకున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం మరియు అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ జీవనాధారమైన భూములను మైనింగ్ మాఫియా నుండి కాపాడుకోవాలని, దళితులను చిన్నచూపు చూస్తూ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా ఏఐ బిఎస్పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా నాగరాజు మాట్లాడుతూ 20 రోజులుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షకు ప్రభుత్వం లేదా అధికారుల నుండి ఎలాంటి చలనం కనిపించడం లేదని, దళిత రైతుల పట్ల ప్రభుత్వానికి చిన్నచూపు ఉన్నట్లు స్పష్టమవుతోందని విమర్శించారు. నర్సీపట్నం వంటి చారిత్రక పట్టణంలో రాష్ట్ర శాసన సభాపతి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో 20 రోజులుగా నిరాహార దీక్ష జరుగుతున్నా, అసెంబ్లీ స్పీకర్ కనీస మానవత్వం చూపకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. దళిత రైతుల ఈ పోరాటం పట్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి, క్వారీ రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొంతు రమణ, సీపీఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి మరియు రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు పర్యటన జయప్రదం చేయాలి

అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రాంలో ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఈ నెల 12వ తేదీ అనగా మంగళవారం చింతపల్లిలో పర్యటించనున్నారని జనసేన పార్టీ అరుకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గొర్లె వీర వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు అల్లూరి సీతారామరాజు విగ్రహవిష్కరణ చేయటం జరుగుతుందని, అనంతరం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం మరియు జనసేన పార్టీలో నూతనంగా పార్టీలో చేరేవారికి పార్టీలో చేర్చుకునే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున గూడెం కొత్త వీధి, చింతపల్లి మండలాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## గిరిజన విద్యార్థుల ప్రాణాలు కాపాడండి.

- గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో వైద్య సిబ్బంది నియమించాలి.
- గిరిజన సంఘ నాయకులు డిమాండ్.



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 11. పెన్ పవర్.** గిరిజన ఆశ్రమ పాఠశాల,వసతి గృహాల్లో గతంలో పనిచేసిన ఆదివాసీ ఆరోగ్యం సిబ్బందిని నియమించి గిరిజన విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని. గిరిజన సంక్షేమ సంఘ నాయకులు కోరారు.

ఈ మేరకు సోమవారం అమరావతి సచివాలయం లో గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి ఎం,ఎం నాయక్ ను గిరిజన సంఘ నాయకులు, కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు పాలక రంజిత్ కుమార్,పల్ల సురేష్,ఆరిక చంద్ర శేఖర్ లు మాట్లాడుతూ. గురుకుల,ఏకలవ్య,కస్తూరి,జ్యోతి రావు పూలే విద్యా సంస్థల్లో ఏ,ఎన్,ఏం లు ఉన్నారని,ఒక్క గిరిజన ఆశ్రమ పాఠశాలల్ల,వసతి గృహాల్లోనే వైద్య సిబ్బంది లేరని వివరించారు. దీంతో ప్రతీ యేటా గిరిజన విద్యార్థులు మృతి చెందుతున్నారని వివరించారు. అలాగె పార్వతీపురం,సీతంపేట ఐటీడీఏ పీవో లను కొనసాగించాలని,గిరిజన సంఘ నాయకులు కోరారు. పాలక వర్గ సమావేశాలు ఏర్పాటు చేసి గిరిజన సంక్షేమ,ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమానికి. నాయకులు గణేష్,శ్రీ రంజని,సుభాషిణి,నిర్మల,సత్యవతి, సంతోషి పాల్గొన్నారు.

## ట్రైని అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ ఆకస్మిక పర్యటన

అటవీ శాఖ అధికారుల పనులకు అభినందించిన ట్రైని కలెక్టర్



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 11.** అల్లూరి జిల్లా ట్రైనింగ్ అసిస్టెంట్ కలెక్టర్ కే సాహిత్ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండలంలో గల కించాయిపుట్టు లోని ఎన్ఆర్ఈజీఎస్ నర్సరీని, కిలగడలోని 20 హెక్టార్లలో అభివృద్ధి చేసిన ఎన్ టి ఎస్ హెచ్ ప్లాంటేషన్ ను ట్రైనీ కలెక్టర్ సందర్శించి అటవీశాఖ అధికారులకు ప్రశంసించారు. ఇటీవల ఆర్ ఓ ఎఫ్ ఆర్ లో ప్రజలకు అవసరమైన రోడ్డు, ఫైబర్ కేబుల్ లు మంజూరు చేయడంలో అటవీ శాఖ క్రియాశీలకంగా వ్యవహరించిందని అభినందించారు. దీనిలో భాగంగా ఆంధ్ర ఒడిస్సా సరిహద్దులో పెద్ద కొండరోడ్డు, ఆప్టికల్ ఫైబర్ నెట్వర్క్ పనులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు ఎఫ్ ఆర్ ఓ ఎం మురళీకృష్ణ, ఎఫ్ ఎస్ ఓ నారాయణ పడాల్, ఎఫ్బి ఓ శ్రీను, ఏబిఓ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాస రచన విజేతలకు బహుమతులు.



**అరకులోయ పెన్ పవర్ 11:** ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని మండలంలో అరకులోయ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులు సోమవారం బహుమతులు అందించారు. గిరిజన సంఘం మండల కార్యదర్శి గతుం బుజ్జిబాబు సభా అధ్యక్షతన. ముఖ్యఅతిథిగా గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ, ప్రపంచ ఆదివాసి దినోత్సవం ప్రతి గిరిజనుడు వాడవాడలో పండగల నిర్వహించుకోవాలని అన్నారు. 1994లో ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన వివిధ దేశాల ప్రతినిధులు మాకు అందించిన ఒక గుర్తింపైన రోజు ఆగస్టు 9 అని అన్నారు. ఆదివాసులకు ప్రత్యేకమైన భాష సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందించవలసిన బాధ్యత ఉందని అన్నారు. ప్రత్యేకమైన కేటగిరి ఆదివాసులకు కల్పించినందున మన ప్రాంతంలో ఆదివాసులందరికీ విద్యా వైద్యం మౌలిక సదుపాయాలు ప్రభుత్వాలు కల్పించవలసిన అవసరం వచ్చిందని అన్నారు. తరాలు మారుతున్న ఆదివాసుల స్థితిగతులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సందర్భంగా కొనసాగుతున్నాయని అన్నారు. భారత పౌరులుగా మన ఆదివాసి సాంప్రదాయాలు పండగలు మరచిపోకూడదని గుర్తు చేశారు . ప్రతి ఒక్కరు విద్యావంతులుగా మెలగాలని చెడు అలవాట్లను దూరంగా ఉండాలని గంజాయి మత్తు పదార్థాలకు బానిస కాకూడదని మన గ్రామంలో తోటి స్నేహితులకు మంచి విషయాలు నేర్పే విధంగా మన చదువులు క్రమశిక్షణతో కొనసాగాలని ఈ సందర్భంగా విద్యార్థినిలకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ, మా కళాశాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కళాశాల అభివృద్ధి కోసం మా విద్యార్థినుల నైపుణ్యాలు వెలికితీతపై ఇటువంటి అనేక కార్యక్రమాలు నిర్వహించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని అన్నారు. కళాశాల మంజూరు కోసం అనేక పోరాటాలు చేసి ప్రస్తుతం అద్భుతమైన విద్యాలయం నిర్మాణానికి సాయశక్తుల సహకారాన్ని అందించిన ఎస్ఎఫ్ఐ,ఆదివాసి గిరిజన సంఘం నాయకులకు మా కృతజ్ఞతలన్నీ తెలియజేశారు. ఆదివాసులకు ఉన్న హక్కులు రిజర్వేషన్లు భాష సాంస్కృతి వివిధ కళలను రక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పొద్దు బాలదేవ్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు పాంగి రామన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు కళాశాల లెక్చరర్స్ బి. శుభన్ , ధర్మరాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆలోచనలను ప్రభావితం చేసే 25

- పుస్తకాలపై నిషేధం అనైతిక చర్య
- జె వి సత్యనారాయణ మూర్తి అక్షేపణ



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 11 :** అక్షరాలు, పుస్తకాలను చూసి మోదీ ప్రభుత్వం బయపడుతోందని వై విజయ్ కుమార్ మార్క్సిస్ట్ అధ్యయన కేంద్రం కన్వీనర్ జే వి సత్య నారాయణ మూర్తి అభిప్రాయ పడ్డారు. ప్రజల ఆలోచనలను ప్రభావితం చేసే 25 పుస్తకాలపై కాశ్మీర్ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా నిషేధించారని స్పష్టం చేశారు.

370 ఆర్టికల్ ను రద్దు చేసిన ఆగస్టు 5నే ఈ అనైతిక చర్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ చర్యను తీవ్రంగా ఖండించారు మౌలానా మౌదూదీ రాసిన అల్ జిహాదుల్ ఫిల్ ఇస్లాం, ది స్టోరీ ఆఫ్ కశ్మీర్, సుమంత్ర బోస్ రాసిన కశ్మీర్ అట్ ది క్రాస్రోడ్స్, కంటెస్టెడ్ లాండ్స్, "డు యూ రిమెంబర్ కునాన్ పోష్పోరా" పేరుతో రచయి %అజూఎశీ%త్రులు ఎస్సార్ బతూల్, ఇఫ్రా బట్, మునజ రషీద్, నటాషా రాథర్, సమ్రినా ముస్తా క్ లు రాసిన పుస్తకం, "చూ యూ రిమెంబర్ కునాన్ పోష్పొరా" అనూరాధా భాషిన్ రాసిన "ఎ డిస్మాంటిల్డ్ స్టేట్" వంటి పుస్తకాలతో పాటు అరుంధతి రాయ్, ఏ జి నూరాని, వంటి ప్రగతి శీల రచయితల పుస్తకాలు ప్రజల మెదళ్ళను కదిలిస్తున్నాయనే భయంతోనే ఈ చర్యకు పాల్పడినట్టు అభిప్రాయపడ్డారు. సంఘ్ పరివార్ ప్రోద్భలం తోనే రచయితల భావ ప్రకటన స్వేచ్ఛపై ఈ తరహా నిరంకుశ చర్యలని పుస్తక ప్రేమికులు, అభ్యుదయ వదులు, ప్రగతిశీల శక్తులు గర్హించాలని కోరారు. పుస్తకాలపై నిషేధం ఎత్తి వేసేలా కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దామని పిలుపునిచ్చారు.

## గాజువాక నియోజవర్గ సమగ్ర అభివృద్ధి కోసం విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా , జీవీఎంసీ ప్రధాన కమిషనర్ కేతన్ గార్గే





**గాజువాక : పెన్ పవర్, ఆగస్టు 11:** పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజవర్గంలో దశాబ్దాలుగా ఉన్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు మహావిశాఖ నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ వివిధ వార్డులో విస్తృతంగా పర్యటించి భవిష్యత్తులో చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలకు ఆదేశాలు జారీ చేశారు .మొదటిగా కొత్తగాజువాక రాజీవ్ మార్గాన్ని 100 అడుగుల రోడ్డు నిర్మాణం చేయాలని మరియు సెంట్రల్ ఐలాండ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. రెండో ప్రతిపాదన కింద బీసీ రోడ్డు కాకతీయ ఐటిఐ జంక్షన్ నుంచి పెదగంట్యాడ గాంధీ విగ్రహం వరకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసే ప్రతిపాదనని ఆమోదించారు . దీర్ఘకాలంగా 75 ,76 , 71,73 వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న డంపింగ్ యార్డ్ సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి క్లోజ్డ్ డంపింగ్ ఏర్పాటు ఏర్పాటు చేసి ప్రజలను అపరిశుభ్రత కాలుష్యం నుండి కాపాడాలని ప్రతిపాదన ప్ర కమిషనర్ దృష్టికి తీసుకువచ్చి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు . గౌంతునపాలెం ఆదర్శ్ గ్రౌండ్ మరియు వడ్లపూడి. సిద్ధార్థ నగర్ లో ఉన్న అత్యున్నత ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు తీర్చిదిద్దాలని కోరారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

ముంచంగిపుట్టు ఎస్సై జె రామకృష్ణ.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు11.** స్వాతంత్ర్య ఆగస్టు15 దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఆర్పీఎఫ్ కమాండర్ ఇన్స్పెక్టర్ సర్వన్ కుమార్, స్థానిక ఎస్సై జె రామకృష్ణల ఆధ్వరంలో సీఆర్పీఎఫ్ క్యాంపు కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై జె రామకృష్ణ మాట్లాడుతూ..భారత స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15 పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో జాతీయ జెండాను చేత పట్టుకుని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించమన్నారు. మండల కేంద్రంలో గల బాలుర పాఠశాల విద్యార్థులకు హర్ ఘర్ తిరంగా ప్రాముఖ్యత, జాతీయ జెండా ప్రాముఖ్యతను వివరించమన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ బెటాలియన్స్, సివిల్, ఏపీఎస్పీ పోలీస్ సిబ్బందితో పాటు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళలను ఇంతలా మోసం చేస్తారా..?



- రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు
- రమణ కుమారి కామెంట్స్.

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్,ఆగస్టు 11** :ఓ పక్క మహిళలు భయాందోళనలో ఉంటే మరో పక్క మద్యం విచ్చలవిడిగా అమ్ముతు న్నారు.ఎక్కడ చూసినా బెల్టు షాపులు దర్శనం ఇస్తున్నాయి..డబ్బులు తీసుకొని మద్యం షాపుల దగ్గర పర్మిట్ రూమ్ లు పెడుతున్నా రు.మధ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ వనరుగా మార్చుకుంది.విచ్చలవిడిగా మద్యం దొరకడం వలన మహిళలు భయంతో బ్రతుకు తున్నారు..మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా బస్ ఫ్రీ అన్నారు.ప్రీమియం బస్సుల్లో మహిళలకు ఫ్రీ లేదు..మీరు ఇస్తామన్న ఉచిత బస్సు కేవలం 30 కిమీ దూరం మాత్రం మాత్రమే తిరుగు తాయి.తిరుపతి వెళ్లాలంటే మహిళలు ఎలా వెళ్ళాలి.కండిషన్స్ అప్లై అనేలా ఫ్రీ బస్ పథకం కనపడుతుంది.పథకాల కోసం వైసీపీ ప్రశ్నిస్తుం ది కాబట్టి హామీలు అమలు చేస్తున్నారు..

గరుడ, అమరావతి, ఇంద్ర, సూపర్ లక్జరీ బస్సు ల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలి..ఎన్నికలకు ముందు చెప్పింది ఒకటి ఇప్పుడు మాట్లాడుతుంది ఇంకొకటి..

## 87వ వార్డ్ లో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గే ,రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పర్యటన





**-వార్డ్ సమస్యలను వివరించిన రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం**

**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 11:**మహావిశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డ్ పరిదిలో జీవీఎంసీ కమిషనర్ కెతన్ గార్గే మరియు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులకు వార్డ్ లో ప్రధాన సమస్యలుగా ఉన్న వడ్లపూడి లో ఉన్న ప్రధాన రహదారి, ప్రధాన కాలువ, సిద్ధార్థ నగర్ లో ఉన్న నాలుగు ఎకరాలు 50 సెంట్లు స్థలంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు మరియు 12ఎండీ ట్రీట్మెంట్ ప్లాంట్ ను అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరు చేయించి పనులు పూర్తయే విదంగా కృషి చేయాలనీ లిఖిత పూర్వకంగా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తో కమిషనర్ కి అందజేయగా ఆయన స్పందించి ఆ పనులకు నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో వార్డ్ అధ్యక్షుడు విజయరామరాజు, సెక్రటరీ బొట్టా ప్రకాష్, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్ రాజు,ఆనంద్ కుమార్, డీవీ. సూరిబాబు, కదుపుట్ల శ్రీను, జాన్ రమేష్, దాలయ్య, సింహాద్రి,తిరుమల నగర్ అస్సోసియేషన్ సభ్యులు, అధికారులు, గ్రామప్రజలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం.



**అరకులోయ పెన్ పవర్ 11** :అరకులోయ మండల కేంద్రం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు..సింగల్ మేజర్ పద్ధతిలో విద్యా సంవత్సరం 2025-26"కు గాను మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చలపతిరావు సోమవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఏ పి ఎస్ హెచ్ ఈ నిబంధనాల ప్రకారం బి ఎ హానర్స్(హిస్టరీ)-40 , బి ఎ. హానర్స్(పొలిటికల్ సైన్స్)-60, బీకాం. హానర్స్(సి ఏ)-60, బీఎస్సీ. హానర్స్(కెమిస్ట్రీ)-40, బి ఎస్సీ హానర్స్(ఫిజిక్స్)-40, బీఎస్సీ. హానర్స్(జువాలజీ)-40 వీటితోపాటు నూతనంగా బీకాం. హానర్స్(జనరల్)-60, బిఎస్సీ హానర్స్(బోటనీ)-40, బిఎస్సి. హానర్స్(మ్యాథమెటిక్స్)-40 కోర్సులలో సీట్లు కలిగి ఉన్నాయని. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ప్రకృతి ఒడిలో ఎంతో అందంగా ఉండే కళాశాల, విశాలమైన తరగతి గదులు, లైబ్రరీ, సైన్స్ ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్స్, హాస్టల్ సదుపాయము, వైద్య సదుపాయము, విద్యార్థులకు పరిశుభ్రమైన మరుగుదొడ్లు కలవనీ. ఇంటర్ పూర్తి చేసిన మహిళా విద్యార్థునులు కళాశాలను సందర్శించాలని కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.

# ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు





- పి జిఆర్.ఎస్.కు 291 అర్జీలు
- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, ఆగస్టు 11:**ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్. ఎస్.) లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీల ను పరిష్కరించాల జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యన్నా రాయణ రావు లు అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీ లను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తు ల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లా దాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖా స్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని అర్జీదారులకు కలెక్టర్ తెలిపారు. ఈ రోజు పి.జి.అర్.ఎస్. లో 291 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి, పి జి ఆర్ ఎస్ ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, రామ మని, జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారా వు నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, గృహ నిర్మాణ, డ్వామా, మెప్మా పథక సంచాలకులు, శచిదేవి, శ్రీనివాస్, పూర్ణిమ దేవి, కె సరోజినీ, జిల్లా పంచాయతి అధికారి సందీప్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమావతి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# అదుపు తప్పి ద్విచక్ర వాహనం బోల్తా- యువకునికి గాయాలు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడా పంచాయతీ కడుగుల గ్రామం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం దామనాపల్లి పంచాయతీ సికినాపల్లి రాంనగర్ కాలనీకి చెందిన కాకరి ధారబాబు వంచుల పంచాయతీ కొత్తపాలెం గ్రామం నుండి ద్విచక్ర వాహనంలో వస్తూ కడుగుల వద్ద చింతపల్లి నుండి సిరి బాల వెళ్తున్న వంచుల ఉపసర్పంచ్ చల్లంగి శ్రీధర్, సుదర్శన్ లను ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో ఢీ కొట్టి బోల్తాపడటం జరిగింది. వాహనం బోల్తా పడటంతో కాకరి ధారబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే చల్లంగి శ్రీధర్, సుదర్శన్ లకు స్వల్ప గాయాలు అయ్యాయి.వారిని చింతపల్లి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# కిలగాడ పి హెచ్ సిలో 284 మందికి కంటి వైద్య శిబిరం





- శస్త్ర చికిత్సల నిమిత్తం 49 మందికి శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి ఆసుపత్రికి తరలింపు.
- కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి శిరీష.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 11.**మండలంలో గల కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి, అల్లూరి జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత నేత్ర వైద్య శిబిరం సోమవారం కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జరిగాయి. పీహెచ్సీ వైద్యాధికారిణి శిరీష ఆధ్వర్యంలో 284 మందికి కంటి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి శిరీష మాట్లాడుతూ.. కిలగాడ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో కంటి సంబంధిత శస్త్ర చికిత్స నిమిత్తం 49 మందికి శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం తరలించామన్నారు. చికిత్సకు తీసుకు వెళ్లే వారికి రవాణా భోజన వసతి సదుపాయం ఉచితంగానే ఏర్పాటు చేస్తారని, కంటి సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారికి వారం రోజులు తర్వాత కళ్ళ అద్దాలు శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో పంపిణీ చేస్తారని వైద్యాధికారిణి అన్నారు. మండలంలో కంటి సంబంధిత వ్యాధితో బాధపడుతున్న గిరిజనులు ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి ఆసుపత్రి వైద్య నిపుణులు, కంటి సంబంధిత ఆప్తామలిక్ కిషోర్, కిలగడ పిహెచ్సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గున్నా జనసేన మండలం పార్టీ అధ్యక్షులు మూలునాయుడు



**చోడవరం పెన్ పవర్ ఆగస్టు 11,** చోడవరం శివాలయం దగ్గర సోమవారం వారాహి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా చోడవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు గునూరు మూలు నాయుడు, టౌన్ అధ్యక్షులు కర్రి రమేష్, వీర మహిళా అధ్యక్షురాలు నందవరపు రమాదేవి నాయుడు, మంగా శ్రీనివాసరావు, కిర్లంపల్లి గోవర్ధన్, గండి ఈశ్వరరావు, గాడ్ శ్యామ్ కుమార్, రాయవరపు నానాజీ తదితరులు పాల్గొని శివ భక్తులు ప్రజలకు మహా అన్నదానం నిర్వహించారు.

# వైసిపి యువజన విభాగం ముఖ్య నాయకులతో సమావేశం

**ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే**





**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 11 :** ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ముఖ నాయకులతో పెందుర్తి మాజీ శాసనసభ్యులు మరియు రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నం రెడ్డి అదీప్ రాజ్ సమావేశమయ్యారు. సోమవారం సబ్బవరం మండలం, అయ్యనపాలెంలో ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కమిటీలో వివిధ పదవుల నాయకులతో మాజీ ఎమ్మెల్యేసమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా యువజన విభాగం కమిటీలు త్వరాతగతిన పూర్తి చేసి, రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమలు మరియు కూటమి ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసపూరిత హామీలతో మోసం చేసిందోనని తెలపాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మెంటాడ స్వరూప్, రేగం చాణక్య,ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి సురేష్ రాజ్, దొడ్డి కిరణ్, సంయుక్త కార్యదర్శి మలసాల కుమార్ రాజా, చింతకాయల వరుణ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఊరుకుటి చందు, పుల్లటి వెంకటేష్, అంబటి శైలేష్, అధికార ప్రతినిధి ఇమ్రాన్, పెద్దిశెటి శేఖర్, దిలీప్, బండారు శ్రవణ్ కుమార్ జిల్లాల యువజన విభాగం నాయకులున్నారు.

# క్రీడల ద్వారా విద్యార్థు ల్లో క్రమశిక్షణ, సమయపాలన, క్రీడాస్ఫూర్తి






- విద్యార్థులు తమ నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలను తేలికగా అధిగమించగలరని
- మండల కేంద్రల్లో వాలీ బాల్ కోర్ట్ ఏర్పాటు చెయ్యాలి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, ఆగస్టు 11:**జిల్లాలో ప్రతి మండల ప్రధాన కేంద్రల్లో వాలీబా ల్ కోర్ట్ ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ విజయ క్రిష్ణన్ సంబంధిత అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మినీ కన్ఫరన్స్ హాల్లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి జిల్లా క్రీడా అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై సత్యనారాయణ రావు, జిల్లా క్రీడాలు అభివృద్ధి అధికారి ఎల్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్రీడాలను ప్రోత్సహించి, మంచి క్రీడాకా రులను తయారు చెయ్యాలని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని తెలిపారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లభిస్తే అద్భుతంగా రానిస్తార న్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో నూ రాణించాలన్నారు. క్రీడల ద్వారా విద్యార్థు ల్లో క్రమశిక్షణ, సమయపాలన, క్రీడాస్ఫూర్తి అలవడుతుంద న్నారు. క్రీడాస్ఫూర్తి ద్వారా విద్యార్థులు తమ నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలను తేలికగా అధిగమించగలరని వివరించారు.క్రీడల్లో రాణిస్తే యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆమె పేర్కొన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో 2 అవుట్ డోర్ బ్యాట్మెంటేన్ కోర్ట్ మరియు వాలీబాల్ కోర్ట్ లు ఏర్పాటు కు ప్రతి పదనలు ఆమోదం చేసారు మరియు నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో 0.50 సెంట్లలో భూమిని సేకరించి ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం మోడల్ లో స్విమ్మింగ్ ఫుల్ కు సంబందించిన ప్రతి పదనలు పంపించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశిం చారు. జిల్లాలో మూడు మున్సిపాలిటీ పరిధిలో గ్రంధాలయం సుంకం ని చెల్లించవలసిందిగా మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. జిల్లా లో అన్ని మండలాల్లో కేంద్రాల్లో 0.20 సెంట్లలో భూమిని సేకరించి వాలీబాల్ కోర్ట్ నిర్మాణానికి అవసరం అయినా ప్రతి పదనలు పంపించా లని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిని ఆదేశించారు. అలాగే మునగపాక, పాయకరావుపేట, దేవరపల్లి మరియు రోలుగుం ట మండలంలో భూమిని గూర్తించి అందులో క్రీడల వారీగా ఆట మైదానాల ప్రతిపదనలు పంపించాలని గ్రామ వార్డు సచివాలయల శాఖ అధికారికి, జడ్పీ సి ఇ ఓ కి, డ్వామా పీడీ లకు ఆదేశించారు, ఇప్పటికీ పూర్తి కాబడిన ప్రాజెక్ట్ ల ప్రారంభోత్సవలకు ఏర్పాట్లు చేయమని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎల్ వెంకట రమణ ను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి మాటాడుతూ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో పికెల్ బాల్ కోర్టు ఏర్పాటు చెయ్యాలని మరి యు దానికి సంబంధిచి కొలతలు,నిధుల వివర ములు సమర్పించాలని కోరారు, స్విమ్మింగ్ పూల్ ల వివరములు మరియు మండలాల వారీగా వాలీబాల్ కోర్ట్ ల ప్రతి పదనలు పంపిం చాలని ఆదేశించారు మరియు జిల్లాలో మం డల, గ్రామ స్థాయిలో క్రీడాకారులకు సంబందిం చిన మౌలిక సదుపాయాల వివరాల పూర్తి నివేదికను తదుపరి సమావేశనికి తీసుకురా వాలని జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి ఎల్ వెంకటరమణ ను ఆదేశించారు

ఈ సమావేశంలో జిల్లా క్రీడాలు అభివృద్ధి అధికారి ఎల్ వెంకట రమణ, జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా పంచా యతీ అధికారి సందీప్, జిల్లా గ్రామ వార్డు సచివాలయల అధికారి మంజుల వాణి, డ్వామా పథక సంచాలకులు పూర్ణిమ దేవి, యలమంచిలి, అనకాపల్లి మునిసిపల్ కమిషనర్లు, ఎపిఐఐసి డిప్యూటీ మేనేజర్ రాజశేఖర్, సమగ్ర శిక్ష కార్యనిర్వాక ఇంజనీర్ నరసింహ మూర్తి, ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బెహరా ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు ప్రారంభం

డయాలసిస్ వార్డును ప్రారంభించిన బెహరా గ్రూప్ చైర్మెన్ భాస్కరరావు





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 11 :** స్థానిక గోపాలపట్నం, బెహరా ఆసుపత్రిలో సోమవారం నుండి డయాలసిస్ సేవలు ప్రారంభమయ్యాయని బెహరా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా.బెహరా రవి తేజ తెలిపారు. బెహరా ఆసుపత్రిలో డయాలసిస్ వార్డును బెహరా గ్రూప్ చైర్మెన్ బెహరా భాస్కరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.రవి తేజ మాట్లాడుతూ ఉదయం 10 గం నుండి సాయంత్రం 8 గం వరకు డయాలసిస్ సేవలు అందుబాటులో ఉంటాయని, ఊపిరితిత్తుల రక్తమార్పిడికి సంబంధించిన అత్యాధునిక పరికరాలను వినియోగిస్తున్నామని, డా.ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కూడా డయాలసిస్ సదుపాయం అందుబాటులో ఉందని పేషెంట్లు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

# ప్రజా ఫిర్యాదుల వేదికలో 35 ఫిర్యాదులు స్వీకరణ

సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు





**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 11 :** జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా 35 ఫిర్యాదులను స్వీకరించారు. అందులో భూ తగాదాలు 25, కుటుంబ కలహాలు 4, మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు 2 ఇతర విభాగాలకు చెందినవి 4గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి, వాస్తవంగా నిర్ధారించిన వెంటనే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 7 రోజులలోపుగా తగిన విచారణ పూర్తి చేసి, తక్షణ పరిష్కారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే చేపట్టిన చర్యల నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా ముఖాముఖీగా చర్చిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా ఎస్పీ, ప్రజలకు వేగంగా న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యతని చెప్పారు. జిల్లా పోలీసులు ప్రజా సమస్యలపై శ్రద్ధ చూపిస్తూ, న్యాయపరంగా పరిష్కరించేందుకు పూర్తి కట్టుబాటుతో పనిచేస్తున్నారని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్సై వెంకన్న, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజును మర్యాదపూర్వకంగా కలిసిన దొడ్డి కిరణ్



**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 11 :** అనకాపల్లి జిల్లా, సబ్బవరం, నేచరల్ నెక్స్ట్ రిసార్ట్స్ లో నూతనంగా నియమితులైన వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ (ఉత్తరాంధ్ర జోన్) మాజీ పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన విభాగం కమిటీ నాయకులు మరియు జిల్లా అధ్యక్షులతో ఆత్మీయ సమావేశంలో స్టేట్ యువజన విభాగం జనరల్ సెక్రటరీ దొడ్డి కిరణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వరూప్, రెగం చాణిక్య, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఊరుకుటి చందు, పుల్లేటి వెంకటేష్, అల్లు అవినాష్, మార్పు పృద్వి రాజ్, శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# జంగంసరియలో సిసిరోడ్డు రోడ్డు నిర్మించాలి





- తప్పని పరిస్థితులో శ్రమదానంతో రహదారి నిర్మాణం.
- 100 మీటర్ల సిసి రోడ్డు నిర్మించాలని గ్రామస్తుల డిమాండ్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 11.**వర్షాకాలంలో గిరి ప్రజలు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. గ్రామంలో సిసి రోడ్డులేక వర్షపు నీళ్లతో వీదులన్ని బురద మయంగా మారడంతో గ్రామస్తులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటూ, అందరూ కలిసి శ్రమదానంతో గ్రామాల్లో రాళ్లను మట్టిని సేకరించి రహదారిని నిర్మించుకున్నారు. గ్రామంలో వెంటనే సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివరాల్లోకెళ్ళితే.. అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో గల ఎనుగురాయి పంచాయతీ, జంగంసరియా గ్రామంలో సీసీ రోడ్డు సౌకర్యం లేక భారీ వర్షాలకు రోడ్డు మధ్యలో భారీ గుంతలు ఏర్పడడంతో వర్షాపునీరు చేరి ప్రజల రాకపోకలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే వంద మీటర్ల సిసి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు బీ దామోదరం, కే గాసిరం, బుల్లిబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ గ్రామంలో సిసి రోడ్డు సౌకర్యం కల్పించడంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు కురిస్తే వీదుల్లో బురద మయంగా మారి భారీ గుంతాలు ఏర్పడు తుండటంతో ఇబ్బందుల మధ్య రాకపోకలు సాగిస్తున్నామని అన్నారు. గ్రామం మధ్యలో గుంత ఏర్పడి నీరు నిలువ ఉండటంతో గ్రామస్తులందరూ శ్రమాధానం చేసి రాళ్లతో నింపి గుంత పూడ్చి వేశామన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సంబంధించిన అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి 100 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ఎస్పీ






**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 11 :** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సోమవారం తన కార్యాలయం నుండి జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ శాఖ పనితీరును సమీక్షిస్తూ..ఎస్పీ అధికారులకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతన చట్టాల ప్రకారం కేసుల దర్యాప్తును త్వరగా పూర్తి చేసి, నిందితులను ఆరెస్టు చేయడం మరియు నిర్ణీత సమయానికి చార్జిషీట్ దాఖలు చేయడం అనివార్యమని పేర్కొన్నారు. నూతన సాంకేతిక సేవల వినియోగంలో భాగంగా

ఈ సాక్ష్య యాప్, ఈ సమన్స్, ఆన్లైన్ ఫిర్యాదులు, జీరో ఎఫ్ఐఆర్ వంటి సాంకేతిక విధానాలను పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా, విస్తృతంగా అమలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యక్ష, ఆన్లైన్ సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. అలాగే, మిగతా జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# భారీ ఎత్తున నేడు హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ

జాతీయ పతాకాన్ని ఎగరేయడం ద్వారా దేశభక్తిని వ్యక్తం చేయడం

ప్రజలు, యువత భాగస్వామం కావాలని

కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పిలుపు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 11 :**భారత స్వాతంత్ర్యానికి 79 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, కేంద్ర పర్యాటక సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు చేపట్టిన "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఉదయం 6.30 గంటల నుంచి (12వ తేదీ) స్థానిక బీచ్ రోడ్లో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. దీనిలో భాగంగా జాతీయ పతాకం ప్రాముఖ్యత ను, స్వాతంత్ర్య పోరాటంలో, దేశ ప్రజలను సమైక్యంగా ఒక్క తాటిపై నిలిపి ఉంచడంలో జాతీయ జెండా భూమికను తెలిపే కార్యక్రమాల ను చేపట్టనున్నట్టు వెల్లడించారు. సోమవారం పీజీఆర్ఎస్ అనంతరం అధికారులను ఈ మేర కు ఆదేశించారు. పక్కా ఏర్పాట్లు చేయాలని, అన్ని విభాగాల అధికారులు సమ్వయం వహిం చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ పతాకాన్ని ఎగరేయ డం ద్వారా దేశభక్తిని వ్యక్తం చేయడం, జాతీయ పతాకంపై వ్యక్తిగత అనుబంధాన్ని మరింతగా పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కాళీమాత ఆలయం నుంచి వైఎంసీఏ వరకు భారీ ఎత్తున తిరంగా యాత్ర సాగుతుందని, దీనిలో భాగంగా బైక్ ర్యాలీ ఉంటుందని చెప్పారు. థింసా, కోలాటం, భరతనాట్యం వంటి కళా రూపాల ప్రదర్శనతో తిరంగా యాత్ర జరుగుతుందన్నారు. యాత్రలో ప్రజలు, యువత భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.





## సర్పంచ్ చొరవతో పారిశుద్ధ్య కార్మికుడికి ఉపాధి

- ఆరు రోజులుగా మూతపడిన ఆరోగ్య ఉపకేంద్రం అంగన్వాడీ కేంద్రాలు.
- భూదాతకు ఉపాధి కల్పనతో తెరిచిన తలుపులు.
- పెదగూడ సర్పంచ్ మండి బాబురావు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 11.** మండలంలో గల పెదగూడ పంచాయతీ కేంద్రంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్వాడి కేంద్రాలు పంచాయితీ సర్పంచ్ మండి బాబురావు ప్రత్యేక చొరవతో తెరుచుకున్నాయి. భూదాత రామ్ కుమార్ కు ఉపాధి కల్పించలేదని తాళం వేసిన సంగతి అందరికి తెలిసిందే. ఈ సందర్భంగా సర్పంచ్ బాబురావు మాట్లాడుతూ.. 2015 సంవత్సరంలో ఆరోగ్య ఉప కేంద్రం అంగన్వాడి కేంద్రాలు నిర్మాణానికి భూదానం చేసిన చిట్టపులి రామ్ కుమార్ ఉపాధి కొరకు 11 ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరిగిన ఉపాధి కల్పించకపోవడంతో ఆయన ఈనెల ఆరో తేదీన ఉప కేంద్రానికి తాళం వేశారన్నారు. కూటమి ప్రభుత్వం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించకపోవడంతో తామే రామ్ కుమార్ ను పిలిపించి మాట్లాడి పంచాయతీ తీర్మానం చేసి గ్రామ సచివాలయంలో పారిశుద్ధ్య కార్మికుడిగా ఉపాధి కల్పించమన్నారు. దీంతో ఉపకేంద్రం తాళాలు తీశామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ టీ గణపతి వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వయం క్రమ శిక్షణ, సమయపాలన,

- నాణ్యమైన వైద్య సేవలు కింగ్ జార్జ్ ఆసుపత్రి ప్రతిష్ఠ పెరుగుతుందని
- డా.ఐ.వాణి సూపరింటెండెంట్,





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 11 :** పానగల్ బిల్డింగ్ పరీక్షా హాల్‌లో ఆంధ్ర మెడికల్ కాలేజ్, కింగ్ జార్జ్ హాస్పిటల్ కి చెందిన అన్ని స్థాయి వైద్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డా. కె.వి.ఎస్.ఎం. సంధ్యాదేవి ప్రిన్సిపల్ ఏ.ఎం.సీ, డా.ఐ. వాణి సూపరింటెం డెంట్, డా. రాజేంద్ర ప్రసాద్ వైస్ ప్రిన్సిపల్, ఏఎంసీ అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్లు, విభాగాధిపతులు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు, ప్రిన్సిపల్ డా. కె.వి.ఎస్.ఎం. సంధ్యాదేవి మాట్లాడుతూ, అందరు వైద్యులు ప్రతి పని రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విధి సమయాలను తప్పక పాటించాలని, అలాగే డ్యూటీ సమయాల్లో ఆసుపత్రి పనుల్లోనే పూర్తిగా నిమగ్నం కావాలని స్పష్టంగా సూచిం చారు. రోగి సేవలతో పాటు బోధన మరియు పరిశోధన కార్యకలాపాలకు అందుబాటులో ఉండడం ముఖ్యమని, ఎంఎంసీ నిబంధనలు మరియు పై అధికారుల ఆదేశాలను పాటించ డం ద్వారా సంస్థ ప్రతిష్ట పెరుగుతుందని చెప్పారు సూపరింటెండెంట్ డా. ఐ. వాణి మాట్లాడుతూ, ఆగస్టు 7న విశాఖపట్నం పోర్ట్ పరిసర ప్రాంతాలులో జరిగిన పేలుడు ప్రమాదం సమయంలో, అత్యవసర కేసులు కేజీహెచ్ కి తరలించబడినప్పుడు, ప్లాస్టిక్ సర్జరీ, ఆర్థోపెడి క్స్, జనరల్ సర్జరీ, అనస్థీషియా, ల్యాబ్ విభాగా లు తక్షణమే ఆసుపత్రికి చేరుకుని అత్యవసర సేవలు అందించారని అభినందించారు. అలాంటి సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రతి రోజు విధి సమయాల్లో కూడా ఉండాలని, రోగి సేవలు మరియు అకాడమిక్ బాధ్యతలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. స్వయం క్రమ శిక్షణ, సమయపాలన, నాణ్యమైన వైద్య సేవ లు ఇవ్వడం ద్వారా ఆసుపత్రి ప్రతిష్ఠ పెరుగు తుందని తెలిపారు.ఆసుపత్రి నిర్వాహకులు పారదర్శకత, బాధ్యత, సేవలలో ఉన్నత ప్రమాణాలను కొనసాగించడానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు.

## నేడు జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు చింతపల్లిలో పర్యటన



**చింతపల్లి,పెన్ పవర్,ఆగస్ట్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో ఆగస్టు 12వ తేదీ అనగా మంగళవారం ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు చింతపల్లిలో పర్యటిస్తున్నట్లు అరకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య తెలిపారు. పంచకర్ల రమేష్ బాబు పర్యటన ఏర్పాట్లపై ఆయన సోమవారం చింతపల్లిలో జనసేన పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు. రేపు డిగ్రీ కాలేజ్ వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహా ఆవిష్కరణ ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉల్లి సీతారాం, గొర్లె వీర వెంకట్, కొయ్యం బాలరాజు, బుజ్జి బాబు,పెదవలస సర్పంచ్ కృష్ణవంశీ, వసుపరి ప్రసాద్, సుర్ల వీరేంద్ర, చింతపల్లి,గూడెం కొత్త వీధి ఈ రెండు మండలాల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా మహోత్సవాన్ని విజయవంతం చేయాలి..



**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఆగస్టు 11 :** హర్ ఘర్ తిరంగా మహోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లా అధికారులు, మండల అధికారులతో కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ సోమవారం వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, ర్యాలీలు ఏర్పాటు చేయాలని, క్విజ్, వక్తృత్వము తదితర పోటీలు నిర్వహించాలని, మానవహారాలు, మేళాలు నిర్వహించి సంబంధ ఫోటోలను హర్ ఘర్ తిరంగా వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటుతూ జాతీయ జెండాలను ఆవిష్కరించడం, వాటితో సెల్ఫీలు దిగడం, వాటిని వెబ్సైట్లో పోస్ట్ చేయడం వంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టి జిల్లా ఆదర్శంగా ఉండాలన్నారు. ప్రతి కార్యాలయం వద్ద సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయడం, సంబంధిత బ్యానర్లను ఏర్పాటు చేయడం, ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు జరపాలన్నారు.

:నేడు డి వార్మింగ్ డే

డీ వార్మింగ్ డే ను మంగళవారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని పాఠశాలలో కళాశాలలో విద్యార్థులకు భోజనానంతరం నిర్దేశించిన మోతాదులో ఆల్బెండొజాలు మాత్రలు నమిలి మింగిలించాలని ఆయన చెప్పారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి ధర్మచంద్రా రెడ్డి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా.టి కనకదుర్గ, జిల్లా ప్రణాళిక అధికారి ఎస్ ఎస్ ఆర్ కె పట్నాయక్, ఇపిడిసిఎల్ కార్య నిర్వాహక ఇంజినీర్ కె వేణుగోపాల నాయుడు, డివిజనల్ అభివృద్ధి అధికారి రమేష్ రామన్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో కాఫీ ప్రోసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు డిమాండ్

- జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య.
- వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి జల్లి సుధాకర్ ,బొబ్బిలి లక్ష్మణ్



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 11 :-** చింతపల్లి జడ్పిటిసి, బాలయ్య, ఎస్టి సెల్ కార్యదర్శి జల్లి సుధాకర్, మాజీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ ఈరోజు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చింతపల్లి గూడెం కొత్తవీధి కొయ్యూరు జి.మాడుగుల మండలాలలో కాఫివిరివిగా పండుతుంది.చింతపల్లి లో కాఫీ ప్రోసెసింగ్ యూనిట్ పెట్టడానికి అనుకూలంగా ఉంటుంది.అంతే కాకుండా కాఫీ యూనిట్ పెట్టడానికి ప్రభుత్వ స్థలాలు చాలా ఉన్నాయి.అన్ని విధాలా అనుకూలంగా ఉన్న చింతపల్లి ప్రాంతంలో కాఫీ ప్రోసెసింగ్ యూనిట్ పెట్టకుండా మైదాన ప్రాంతమైన మాకవరపాలెం మండలంలో పెట్టడం ఏమిటనీ ప్రశ్నింస్తూన్నాం.ఇప్పటికే జిఒ నెం.3 పోయి ఉపాధి లేక గిరిజన నిరుద్యోగ యువత విలవిలలాడుతుంటే ఉన్న చిన్న పాటి అవకాశాలు కూడా గిరిజన యువతకు దక్కకుండా కుటిల రాజకీయాలు చేయడం కూటమి ప్రభుత్వానికితగదనిదుయ్యబట్టారు.గిరిజన నిరుద్యోగ యువతకు ఎటువంటి ఉపాధి దక్కనివ్వకుండా తన ఇలాకాలలో కాఫీ ప్రోసెసింగ్ యూనిట్ పెట్టుకోడానికి శాసన సభ సభాపతి అయ్యన్నప్రాత్రుడు కుయుక్తులు పన్నారనీ అందులో భాగంగానే ఈ యూనిట్ మాకవరపాలెం మండలం శెట్టిపల్లి లో పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు. సాక్షాత్తు ఆదివాసి దినోత్సవం నాడు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చివల్ గా ప్రారంభం చేసినట్లు వార్తలు వచ్చాయి అన్నారు. అల్లూరి జిల్లా కలెక్టర్ ఐటిడిఎ పిఒ జిసిసి ఎండీ మిగితా ఉన్న తాధికారులు విరివిగా కాఫీ పండే ప్రాంతం లో కాఫీ ప్రోసెసింగ్ యూనిట్ పెడితే ఈప్రాంత రైతాంగానికి నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉంటుందని ప్రత్యక్షం గా పరోక్షం గా చాలా మంది గిరిజనులకు ఉపాధి అవకాశాలు ఉంటాయని ముఖ్యమంత్రి దృష్టిలోకి తీసుకుని వెళ్ళడంలో విపలమైయ్యారనీ ఎద్దేవా చేశారు .దీనిని యావత్ గిరిజన సమాజం ముక్త కంఠంతో ఖండించాలనీ కోరారు.మనకు అందవలసిన చిన్న పాటి అవకాశాలు కూడా మనకు దక్కకుండా రాజకీయ ముసుగు లో కొంతమంది నాయకులు మైదానం ప్రాంతాలకు తరలించుకు పోవడాన్ని ప్రతిఘటించవలసి అవసరం ఎంతైనా ఉందని వారు ఒక ప్రకటనలో అన్నారు.దీనికీ మన్య ప్రాంతం లో ఉన్న మేధావులు, నిరుద్యోగ యువత, రైతాంగం, ఉద్యోగ ఉపాధ్యాయులు,అన్ని రాజకీయ పార్టీలు పెద్దలందరూ సమన్వయం తో కలిసి పోరాటం చేయాలని కోరుతున్నాం.పోరాడితే పోయేదేమీ లేదు.బానిస సంకెళ్ళు తప్ప.చేయిచేయి కలుపుదాం మన హక్కులు చట్టాలను కాపాడుకుందాం

# ద్విచక్ర వాహన చోరి కేసులో నేరస్తుడు అరెస్ట్ చేసిన క్రైమ్ పోలీసులు




**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 11 :** వెస్ట్ సబ్ డివిజన్, గోపాలపట్నం క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధి రామకృష్ణనగర్, ఏరియాలో జరిగిన ద్విచక్ర వాహన చోరి కేసులో నేరస్తుడను అరెస్టు చేశారు. 2025 ఆగస్టు 1న ఫిర్యాదైయినటువంటి శివ వెంకటరావు తను ఉపయోగిస్తున్నటువంటి ఫ్యాషన్ ప్లస్ బైక్ %ూా%31 బిఎఫ్ 2083 గోపాలపట్నం, రామకృష్ణనగర్ ఏరియాలో తన ఇంటి దగ్గరలో పార్క్ చేసి, మరుసటి రోజు ఉదయం చూసేసరికి తన బండిని ఎవరో గుర్తుతెని వ్యక్తులు చోరీ చేసినట్లు ఫిర్యాదు చేశారు. సదరు ఫిర్యాదుపై, గోపాలపట్నం పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెం.205/2025 యు/ఎస్ 303(2) బిఎన్ఎస్ కేసు నమోదు చేశారు. ఈ నేపధ్యంలో ద్విచక్ర వాహనాలు కేసులలో ముద్దాయిలను త్వరితగతిన పట్టుకోమని విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి, క్రైమ్ డిసిపి లతా మాధురి ఆదేశాల మేరకు, వెస్ట్ సబ్ -డివిజన్ క్రైమ్స్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దర్యాప్తు అధికారి అయినట్టి జి.తేజేశ్వరరావు, గోపాలపట్నం క్రైమ్ పోలీస్ స్టేషన్, వారి సిబ్బందితో బృందాలగా ఏర్పడి సంఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలను మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని, అనుమానితులు మరియు ఇలాంటి నేరాలు చేసే పాత నేరస్తుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా బృందాలకు రాబడిన ముందస్తు సమాచారం మేరకు ఆగస్టు 3న చంద్రానగర్ అండర్ రైలే రైల్వే బ్రిడ్జి దగ్గర ఈ కేసులో ముద్దాయిలు అయినట్టి పంపాన మనోహర్ (27)ను అదుపులోకి తీసుకొని విచారించగా కేసులో చోరి కాబడిన ఫ్యాషన్ ప్లస్ బైక్ తో పాటు మరో 3 ద్విచక్ర వాహనాలు ముద్దాయి వద్ద నుండి రికవరీ చేశామన్నారు. ఈ క్రమంలో దర్యాప్తు అధికారి జి. తేజేశ్వరరావు నేరస్తులు నుండి పై నేరంలో దొంగలించిన, వాహనాలు స్వాధీనం పరచుకున్నారు. పై కేసులు మరో ముద్దాయి అయినట్టి కాలి చరణ్ ప్రస్తుతం పరారిలో వున్నాడు.

### బంగారు ఆభరణాల చోరీ కేసులో ముగ్గురు నేరస్తులు అరెస్ట్

విశాఖపట్నం, వెస్ట్ సబ్-డివిజన్, గోపాలపట్నం క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో లక్ష్మినగర్ ఏరియాలో జరిగిన రాత్రి పూట కన్నపు నేరాల కేసులో ముగ్గురు నేరస్తులను అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే గోపాలపట్నం, లక్ష్మీనగర్ ఏరియాకి చెందిన యరబాల నారాయణరావు అనే ఫిర్యాది గోపాలపట్నం క్రైమ్ పోలీస్ స్టేషన్ కి వచ్చి, 2025 ఆగస్టు 9న తన ఇంటికి తాళం వేసుకొని, పెళ్లి నిమిత్తం శ్రీకాకుళం వెళ్ళినట్లు, ఇంతలో అదే రోజు రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అతని ఇంటికి వేసిన తాళం కప్పు ని పగలకొట్టి ఇంటిలోకి చొరబడి, హాల్లో కప్ బోర్డులు విరగొట్టి అందులో ఉన్నట్టి బంగారు ఆభరణాలు 5 తులాలు అపహరించుకొని, పోయినట్లు ఫిర్యాదు చేయడం జరిగింది. సదరు ఫిర్యాదుపై గోపాలపట్నం పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెం.217/2025 యు/ఎస్ 331(4), 305 బిఎన్ఎస్ కేస్ నమోదు చేశారు. ఈ నేపధ్యంలో దొంగతనం కేసులలోనే ముద్దాయిలను త్వరిత గతిన పట్టుకోమని విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ శంకబ్రత బాగ్చి, డిసిపి క్రైమ్స్ లతా మాధురి ఆదేశాల మేరకు, వెస్ట్ సబ్ -డివిజన్ క్రైమ్స్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దర్యాప్తు అధికారి అయినట్టి జి.తేజేశ్వరరావు, క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో బృందాలగా ఏర్పడి సంఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలను మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అనుమానితులు మరియు ఇలాంటి నేరాలు చేసే పాత నేరస్తులు కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది, దర్యాప్తులో భాగంగా బృందాలకు రాబడిన ముందస్తు సమాచారం మేరకు ఆగస్టు 11న లండగరువు, ఆడివివరం దగ్గర, ఈ కేసులో ముద్దాయిలు అయినట్టి కొత్తపల్లి జయరాం(26), ఈత ఇంద్ర (24), బోగాది అప్పలనాయుడు ఏ గేదెల అప్పలనాయుడు, వయస్సు-54 సంను అదుపులోకి తీసుకొని విచారించగా, ఈ కేసులో పిర్యాది అయినట్టి యరబాల నారాయణరావు, ఇదే కేసులో ముద్దాయి అయినట్టి బోగాది అప్పలనాయుడుతో మాట్లడు సమయంలో తాను శ్రీకాకుళం వెళు న్నట్టు ముందుగా చెప్పినందున, పిర్యాది ఇంటిలో బంగారం, డబ్బు ఉండే ప్రదేశం తెలిసినందున, బోగాది అప్పలనాయుడు అతని అనుచరులు అయినట్టి 1)కొత్తపల్లి జయరాం, 2)ఈత ఇంద్ర లతో కలిసి, పథకం ప్రకారం వారికి మద్యం త్రాగటానికి, విలాసాలకు డబ్బులు వస్తాయని, తాళం వేసి ఉన్న పిర్యాది ఇంటికలోనికి, సుమారు రాత్రి పూట 1.గం" సమయంలో చొరబడి దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. ఈ క్రమంలో దర్యాప్తు అధికారి అయినట్టి జి.తేజేశ్వరరావు నేరస్తులు నుండి, పై నేరంలో దొంగలించిన, బంగారు ఆభారనాలు చేతి బ్రాస్లెట్, ఒక బంగారు గొలుసు, నాలుగు చేతి ఉంగరాలు, ఒక జతల చివరింగులు వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు.

**విశాఖ ప్రజలకు విజ్ఞప్తి:**

మీరు పగటిపూట గాని, రాత్రి పూట గాని ఎదైనా పనిమీద బయటకు వెళ్ళినప్పుడు మీ ఇంటి యొక్క మెయిన్ డోర్ కు సెంట్రల్ లాక్, ఇనుప గేట్ లకు కూడ లాక్ వేసుకోవలెను. ఇంటి తాళాలు అక్కడే పెట్టకుండా మీ దగ్గరే ఉంచుకోవలేను, ఇంటికి కి అన్నీ వైపులా కవర్ చేసే విధంగా సీసీ కామెరాలను అమర్చుకోవాలని, సీసీ కెమెరాలు నేరస్తుడుని గుర్తించడంతో పాటు, నేరం జరగకుండా కూడా నియంత్రించడంలో కీలక పాత్ర వహిస్తాయని, కావున ప్రజలు అంత మీ ఇంటికి, కోలనీలలో సీసీటీవీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలని పొలిసు వారి విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర స్థాయి యోగ లో ప్రథమ స్థానం కు ఎంపికైన శిరీషను సన్మానించిన

**భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు మాజీ మంత్రి గంట శ్రీనివాసరావు**

**పద్మనాభం. పెన్ పవర్, ఆగస్టు 11 :** ఆగస్టు 21న జరుగునున్న రాష్ట్రస్థాయిలో యోగాలో ప్రథమ స్థానం కు ఎంపికైన చలపాక శిరీషను జిల్లా స్థయి నుంచి రాష్ట్రస్థాయికి మహిళా విభాగంలో ఎంపికైన చలపాక శిరీషని భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు మాజీ మంత్రి గంట శ్రీనివాసరావు సన్మానించి ఇంకా మంచి స్థాయికి వెల్లి మన విశాఖ జిల్లా కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరుతూ అభినందించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్త లు కే రమణ ఎం అప్పలనాయుడు ఆచారి తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమ పేరుతో లైంగిక వేధింపులకు గురి చేసి, అత్యాచారం

**పోక్సో కేసులో నిందితుడికి 20సం.ల కఠిన కారాగార శిక్ష**

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

విజయనగరం జిల్లా గుర్ల పోలీసు స్టేషనులో 2022 సం.లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు గుర్ల మండలం, పెనుబర్తి గ్రామానికి చెందిన గుడిశ సూర్యన్నారాయణ సూర్య (23 సం.లు) పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 3,000/-లు జరిమానా విధిస్తూ ఆగస్టు 11న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.వివరాల్లోకి వెళ్ళితే.. విజయనగరం జిల్లా గుర్ల మండలంలో నివాసం ఉంటున్న 16 సంవత్సరాల మైనరు బాలికకు ఇంటర్ చదువుతూ, చదువుపై ఆసక్తి లేకపోవుట వలన ఇల్లు విడిచిపెట్టి వెళ్ళిపోయినట్లుగా తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై గర్ల్ మిస్సింగు కేసును గుర్ల పోలీసులు నమోదు చేసారు. అనంతరం, బాలిక ఆచూకీ లభ్యం కావడం, విచారణలో తనను నిందితుడు ప్రేమ పేరుతో లైంగిక వేధిం పులకు గురి చేసి, అత్యాచారంకు పాల్పడి నట్లుగా తెలపడంతో అప్పటి ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు పోక్సో కేసుగా మార్పు చేసి, దర్యాప్తు చేపట్టినారు. అనంతరం, మహిళా పిఎస్ డిఎస్పీ టి.త్రినాధ్ కేసులో తదుపరి దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి, రిమాండుకు తరలించి,నిందితుడిపై అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు.

ఈ కేసులో ప్రాసిక్యూషను పూర్తి అయ్యే విధంగా చీపురుపల్లి సిఐ శంకర్రావు, గుర్ల పోలీసు స్టేషన్ ఎస్ఐ2 పి.నారాయణరావు చర్యలు చేపట్టగా, నిందితుడు గుడిశ సూర్యనారాయణ అలియాస్ సూర్య (23 సం.లు) మైనరు బాలికపై అత్యాచారంకు పాల్పడినట్లుగా నేరం రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు శ్రీమతి కె.నాగమణి గారు నిందితుడికి 20సంవత్సరాలు కఠిన కారాగారం మరియు రూ. 3,000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసులో బాధితురాలికి రూ. 2 లక్షల పరిహారంను మంజూరు చేస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసుల తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మెట్టా ఖజానారావు వాదనలువినిపించగా, గుర్ల ఎస్ఐ పి.నారాయణ రావు, చీపురుపల్లి సిఐ శంకర్రా వు పర్యవేక్షణలో ఎఎస్ఐ వై. రమణమ్మ, సి.ఎం.ఎస్. హెచ్ సి సిహెచ్. రామకృష్ణ సాక్షులను కోర్టులో హాజరు పర్చారన్నారు. ఈ కేసులో నిందితుడికి శిక్షపడే విధంగా పోలీసువారి తరుపున వాదనలు వినిపించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెట్టా ఖజానారావు, ఇతర అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.




# గిరిజన ప్రాంత అభివృద్ధికి పెద్దపీటవేసిన సీఎం



**మాజీ జీసీసీ చైర్మన్ ఎంవీవీ ప్రసాద్.**

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 11:-** చింతపల్లి మండలం తాజంగి గ్రామ పంచాయతీ కేంద్రంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈసందర్భంగా గిరిజన ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీటవేశారని మాజీ జీసీసీ చైర్మన్ ఎంవీవీ ప్రసాద్ అన్నారు. సోమ వారం మాజీ జీసీసీ చైర్మన్ మాట్లాడుతూ ఆదివాసీ దినోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి గిరిజన ప్రాంత అభివృద్ధికి తన ప్రణాళికను స్ప ష్టం చేశారన్నారు. ప్రతి గిరిజనుడు ఆర్థికంగా బలపడేందుకు ప్రత్యేక కార్యాచరణను అమలులోకి తీసుకొస్తున్నారన్నారు. గిరిజ నులు పండిస్తున్న కాఫీకి ఆయన ప్రపంచ స్థాయిలోనే ప్రత్యేక బ్రాండింగ్ తీసుకొచ్చారన్నారు. మరో లక్ష ఎకరాల్లో కాఫీ సాగుకి ఆయన నిధులు కేటాయించారన్నారు. అర్హులందరికీ పక్కా గృహాలు మంజూరు చేశారన్నారు. ప్రతి గిరిజన గ్రామానికి తారు రోడ్లు, రక్షిత మంచి నీటి పథకాలు నిర్మాణానికి భారీ మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆదివాసీలకు శతశాతం ఉద్యోగాలు కల్పించేందుకు నాడు జీవో నంబరు-3 తీసుకొచ్చింది చంద్రబాబేనన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయంలో ఈజీవోను దేశ అత్యున్నత న్యాయస్థానం రద్దు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోగా జీవో నంబరు3ను పునరుద్ధరణకు కనీస చర్యలు తీసుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఆదివాసీలకు శతశాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రత్యేక జీవోను తీసుకొస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారన్నారు. న్యాయస్థానాలు జీవోని రద్దుచేయకుండగా పక్కాగా చట్టబద్ద కల్పిం చేందుకు చర్యలుతీసుకుంటున్నట్లు చంద్రబాబు ప్రకటించడంపై గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైన వైసీపీ నాయకుల ఆర్థరహిత అసత్య ప్రచారాలను విడిచిపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బేరా సత్యనారా యణ , కిముడులక్ష్మయ్య, శ్యాంసుందర్, పార్వతి, పొంగి రామారావు పాల్గొన్నారు.

# పిఎ సిఎస్ చైర్మన్ గా సామల బాబుజీ రావు నియామకం



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 11.**మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ( పిఎసిఎస్) చైర్మన్ గా టిడిపి నేత సామల బాబుజీ రావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా బాబుజిరావు మాట్లాడుతూ.. రైతుల కోసం స్థాపించబడిన సహకార సంఘంలో తనను ముంచంగిపుట్టు మండల పిఎసిఎస్ చైర్మన్ గా నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. వ్యవసాయ రుణాలు రైతులకు అందించుటకు, విత్తనాలు వ్యవసాయ పనిముట్లను రైతులకు అందేలా కృషి చేస్తానన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ చేయడంలో రైతులకు సహాయం చేస్తానని తెలిపారు. తన పట్ల పార్టీ ఉంచిన మమ్ము చేయానని, నిబద్ధతతో పనిచేస్తానని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని, ఐటి శాఖ మంత్రి లోకేష్ ను, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ను, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ ను మండల పిఎసిఎస్ చైర్మన్ బాబుజీ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎయిర్ పోర్ట్ నుంచి విమాననగర్ రోడ్ను పరిశీలించిన ఎమ్మెల్యే గణబాబు







**ఎన్ఏడి, పెన్ పవర్, ఆగస్టు 11 :** ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెథకం శెట్టి గణబాబు ఇంజినీర్ అధికారులు, ట్రాఫిక్ పోలీసు అధికారులతో ఎయిర్ పోర్ట్ నుంచి విమాననగర్ రోడ్ను పరిశీలించారు. కొత్తపాలెం, విమాననగర్ నుంచి వచ్చే ద్విచక్ర వాహనాల ప్రయాణికులకు రాంగ రూట్లో విమననగర్ నుండి ఎయిర్ పోర్ట్ జంక్షన్ కి వెళ్తున్న మార్గం ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించారు. ఎయిర్పోర్ట్ సిగ్నల్ జంక్షన్కి జాతీయ రోడ్కి కాంకర్ కంపెనీ రోడ్ మధ్య ఉన్న గ్రీన్ బెల్ట్ లో విమననగర్ రోడ్ కి ద్విచక్ర ప్రణాళికలకు ప్రతిపదించాలని ఇంజినీర్ అధికారులను సూచించారు. కమిషనర్ దృష్టిలో పెట్టి అప్రూవల్ తీసుకొని, టూ వీలర్ వరకు ప్రయత్నం వెసులుబాటు కల్పించాలని గణబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డ్ కార్పొరేట్ బొమ్మిడి రమణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దిలీప్, డిఈ ప్రవీణ్, ఎయిర్పోర్ట్ ట్రాఫిక్ సిఐ, జోన్ సీనియర్ నాయకులు మూర్తి యాదవ్, యలమంచిలి ప్రసాద్, 90వార్డ్ ప్రెసిడెంట్ అరుణ్, విమాననగర్ అసోసియేషన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# నేతన్నల నేస్తంగా కూటమి ప్రభుత్వం



**చేనేత భవనానికి భీమిలిలో స్థలం**

**నేతన్నలకు కూటమి ప్రభుత్వం అండ**

**ఎమ్మెల్యే గంటా**

**బిమిలి, పెన్ పవర్, ఆగస్టు 11 :**చేనేత వృత్తుల వారి కమ్యూనిటీ హాల్ కోసం భీమిలిలో స్థలాన్ని కేటాయిస్తానని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. తగరపు వలసలోని శ్వేతా కన్వెన్షన్ లో సోమవారం ఏర్పాటు చేసిన "నేతన్నల నేస్తంగా కూటమి ప్రభుత్వం" కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించా రు. వ్యవసాయం తర్వాత పెద్ద రంగమైన చేనేతకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడు తుందని భరోసా ఇచ్చారు. చాలా నైపుణ్యంతో కూడుకున్న నేత పని చేసే వారిని చేనేత కార్మికులుగా కాకుండా చేనేత కళాకారులుగా సంభోదించాలని కోరారు. జాతీయ చేనేత దినోత్సవం నాడు దేశంలో ఎక్కడా లేని విధంగా నేతన్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక వరాలు ప్రకటించారని తెలిపారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూని ట్లు వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామని.. వస్త్రాల అమ్మకాలపై విధిస్తున్న 5 శాతం. జి.ఎస్.టి.ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని.. విజయవాడలో చేనేత మ్యూజియం ఏర్పాటు చేస్తామని.. వివరించారు. చేనేత రంగానికి ప్రాధాన్యమిస్తామని యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ నిలబెట్టుకు న్నారని ప్రశంసించారు. విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు విద్యార్థుల స్కూల్ యూనిఫారాల బాధ్యతను ఆప్కోకు అప్పగించానని చెప్పారు. చేనేత వృత్తి కారణంగా చేనేత కళాకారులు త్వరగా అనారోగ్యం పాలవుతున్నారని, నేత న్నల దయనీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పెన్షన్ అందజేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర చేనేత కళాకారులకు జాతీయ స్థాయిలో పది అవార్డులు వచ్చాయన్నారు. నేత వృత్తిపై ఆధారపడిన 17 ఉపకులాలను ఆదుకోవడానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కళాకారు లను గంటా శ్రీనివాసరావు సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, లొడగల అప్పారావు, పి.వి. నరసింహం, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, నాయకులు గంటా నూకరాజు, కొప్పల ప్రభావతి, వానపల్లి లక్ష్మీ, దాసరి శ్రీనివాస్, గాడు అప్పలనాయుడు, వానపల్లి ఈశ్వరరావు, కొప్పల రమేష్, తమ్మిన సూరిబాబు, కోరాడ రమణ, కె. దామోదరరా వు, మొకర అప్పలనాయుడు, పాండ్రంగి అప్పలరాజు, గండ్రెడ్డి రమేష్, దండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ అధికారి-2 గా త్రినాధరావు బాధ్యతలు



**మండల విద్యాశాఖ అభివృద్ధికి కృషి చేస్తాను.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 11.**మండల విద్యాశాఖ అధికారి - 2 గా బిహెచ్ విఎఎస్ఏ త్రినాధరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో గల జోలపుట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. ఆర్ జేడి ఆదేశాలతో మండల అదనపు విద్యాశాఖ అధికారిగా-2 గా బాధ్యతలను స్వీకరించానని, మండలంలో విద్య అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు తిరుపతిరావు, సి అర్ పి లు ఈశ్వరరావు ,హరి, గౌరీ శంకర్, సురేష్ సూర్యనారాయణ, పిటిఐ శకుంతల, కామేష్ పాల్గొన్నారు.

# సచివాలయం హెల్త్ సెక్రటరీలకు పబ్లిక్ హాలిడేస్ వర్తింప చేయాలి

**కలెక్టరేట్ వద్ద యునైటెడ్ విలేజ్ వార్డ్ హెల్త్ సెక్రటరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ధర్నా**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ఆగస్టు 11** :సచివాలయ వార్డ్, విలేజ్ హెల్త్ సెక్రటరీలకు పబ్లిక్ హాలిడేస్ వర్తింపచేయాలని, అలాగే జిల్లా డిఎంహెచ్వో జగదీశ్వరరావు జూమ్ సమావేశా ల్లో వాడుతున్న దుర్భాషలను, అవమానాలను వెంటనే ఆపాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ యునై టెడ్ విలేజ్ అండ్ వార్డ్ హెల్త్ సెక్రెటరీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం విశాఖపట్నం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు అసోసియేషన్ హానరబుల్ ప్రెసిడెంట్ పి మని మాట్లాడుతూ, జూన్లో చేపట్టిన బదిలీలను యథాతథంగా కొనసాగించాలని, తక్షణమే గ్రాంటు ప్రమోషన్లు ఇవ్వాలని, ఇతర విభాగాల పనులు అప్పగించకూడదని, ఇంక్రిమెంట్ ఇవ్వా లని, ఎస్సార్ల భద్రత కోసం ప్రత్యేక అధికారి నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే, హెల్త్ సెక్రటరీల పనిదినం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఉండేలా సమయాన్ని సవరించాలని, వారిని పూర్తిగామ మెడికల్ డిపార్ట్మెంట్ లో విలీనం చేయాలని కలెక్టర్కు వినతిపత్రం అందజేశామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు పి. మనీ, అధ్యక్షులు సుభాషిని నాయనమ్మ ప్రభావతి వెంకటలక్ష్మి త్రివేణి సంతోష్ కుమారి మణిమాల తదితరులు పాల్గొన్నారు.



# రతన్ టాటా ఉంటే పరిస్థితి వేరేగా ఉండేది



**హైదరాబాద్ పెన్ పవర్:** అహ్మదాబాద్‌లో జూన్ 12న జరిగిన ఎయిర్ ఇండియా AI171 విమాన ప్రమాదం దేశ చరిత్రలోనే అత్యంత విషాదకర ఘటనలలో ఒకటిగా నిలిచింది. సర్దార్ వల్లభభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్ వెళ్లాల్సిన ఈ విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే కుప్పకూలి, 260 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇందులో 229 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది, కింద ఉన్న మరో 19 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు.ప్రమాద బాధిత కుటుంబాలకు పరిహారం అందడంలో జాప్యం జరుగుతోందని, దీనిపై అమెరికా న్యాయవాది మైక్ ఆంద్రూస్ స్పందించారు. ఆయన మాట్లాడుతూ, "రతన్ టాటా ఈరోజు జీవించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఆయన నైతిక విలువలు, ఉద్యోగుల పట్ల చూపే శ్రద్ధ, బాధితుల పట్ల కనబరిచే దయ.. ఇవి అందరికీ తెలుసు. బాధిత కుటుంబాలు ఇంత ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేది కాదు" అని అన్నారు.ఆంద్రూస్ ప్రస్తుతం ప్రమాదంలో మరణించిన 65 కుటుంబాల తరఫున పరిహారం కోసం న్యాయపోరాటం చేస్తున్నారు. ఒక ఉదాహరణగా వయసుపైబడి మంచాన పడి ఉన్న ఓ తల్లి, తన ఒక్కగానొక్క కొడుకు సంపాదన మీద ఆధారపడి బతుకుతున్న పరిస్థితిని ప్రస్తావించారు. ఆ కొడుకు ప్రమాదంలో మరణించగా, ఇప్పటివరకు ఆమెకు ఎలాంటి పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎయిర్ ఇండియా, బాధిత కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని, అలాగే ప్రమాదంలో దెబ్బతిన్న బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌ను తిరిగి నిర్మిస్తామని హామీ ఇచ్చింది. జూలైలో తాత్కాలిక పరిహారంగా 25 లక్షలు 147 కుటుంబాలకు, అలాగే నేలపై మరణించిన 19 కుటుంబాలకు ఇచ్చింది. అయితే ఈ మొత్తాన్ని తుది పరిహారం నుంచి మినహాయిస్తామని ప్రకటించింది. పరిహారం అందడంలో ఆలస్యంతో బాధిత కుటుంబాలు కోర్టు శరణు చేరాయి. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (%ూూ×దీ%) ప్రాథమిక నివేదిక ప్రకారం, టేకాఫ్ తర్వాత ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు ఒక్క సెకనుకు ఆగిపోవడంతో ఇంజిన్‌లకు ఇంధన సరఫరా నిలిచిపోయింది. దాంతో రెండు ఇంజిన్లు గాల్లోనే ఆగిపోయి, కేవలం 32 సెకన్లలో విమానం కూలిపోయింది. పైలట్ల మధ్య ఇంధన స్విచ్‌పై సంభాషణ జరిగినప్పటికీ, అప్పటికే పరిస్థితి అదుపులోకి రాలేదు. మైక్ ఆంద్రూస్ మాట్లాడుతూ, %ఖీూణజుజ% (ఫుల్లీ ఆథారిటీ డిజిటల్ ఇంజిన్ కంట్రోల్ ) సిస్టమ్ లోపం కారణమని తేలితే, బోయింగ్ కంపెనీపై అమెరికాలో ఉత్పత్తి బాధ్యత కేసు వేయవచ్చని తెలిపారు. లేకపోతే ఎయిర్ ఇండియాదే బాధ్యత అవుతుందని, మాంట్రియాల్ కన్వెన్షన్ ప్రకారం పరిహారం చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. రెండు పక్షాలకూ బాధ్యత వస్తే, పరిహారం అంశం మరింత సంక్లిష్టంగా మారే అవకాశం ఉందని సూచించారు. ఈ ఘటన, సాంకేతిక లోపాలు – నిర్వహణలో నిర్లక్ష్యం ఎంత ఘోరమైన పరిణామాలకు దారితీస్తాయో మరోసారి గుర్తు చేసింది. అదే సమయంలో, రతన్ టాటా వంటి నైతిక విలువలు కలిగిన నాయకత్వం ఉంటే, బాధిత కుటుంబాల బాధ కొంతైనా తక్కువయ్యేదనే అభిప్రాయం వెలువడుతోంది.

# పవన్ జీ... పట్టించుకోండి జీ!



**హైదరాబాద్ పెన్ పవర్:** పిఠాపురం పవన్ కళ్యాణ్ కి ఎంతో స్పెషల్. ఎందుకంటే ఆయనను తొలిసారి ఎమ్మెల్యేగా చేసిన అసెంబ్లీ నియోజకవర్గంగా ఉంది. 2019లో మొదటిసారి సార్వత్రిక ఎన్నికల బరిలోకి తన పార్టీని దించిన పవన్ కళ్యాణ్ తాను ఎలాగైనా అసెంబ్లీకి వెళ్ళాలని అనుకున్నారు. అందుకే ఆయన రెండు అసెంబ్లీ సీట్లకు పోటీ చేశారు. అందులో ఒకటి విశాఖ జిల్లాలోని గాజువాక అయితే రెండు పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం. అయితే ఈ రెండు చోట్ల ఓడిన పవన్ ని జనసేనను నేనున్నాను అని ఆదరించి అక్కున చేర్చుకున్న అసెంబ్లీ నియోజకవర్గం పిఠాపురం.

**అదే శాశ్వతం నియోజకవర్గంగా :**

పవన్ రాజకీయాల్లో ఉన్నంతకాలం పిఠాపురం నే తన శాశ్వత నియోజకవర్గంగా చేసుకుంటారు అని అంతా గట్టిగా నమ్ముతున్నారు. జనసైనికులు అయితే పవర్ కేరాఫ్ పిఠాపురం అని కూడా ఎపుడో డిసైడ్ అయ్యారు. అటువంటి పిఠాపురంలో పవన్ గెలిచిన తరువాత జనసేన రాజకీయ బలం కూడా పెరిగింది. దాంతో పవన్ సొంత సీటుని కంచుకోటగా మార్చాలని జనసేన నాయకులు సైతం తగిన వ్యూహాలను రచిస్తున్నారు. అయితే జనసేన పదిహేను నెలల పనితీరు మీద జనాలలో ఏ రకమైన స్పందన ఉంది అన్నదే ఇపుడు చర్చగాఉంది.

**గ్రౌండ్ లెవెల్ రియాలిటీ ఇదేనా :**

గ్రౌండ్ లెవెల్ లో ఎక్కువగా వినిపిస్తున్న మాట ఇదే అని అంటున్నారు. పవన్ జీ ముందుగా పిఠాపురాన్ని పట్టించుకోండి అని ప్రజలు కోరుతున్నారని చెబుతున్నారు. అంతే కాదు వివిధ రకాలైన స్థానిక సమస్యల మీద వారు ఆవేదన సైతం వ్యక్తం చేస్తున్నారు అని అంటున్నారు. కాకినాడ మున్సిపాలిటీ పరిధిలో పేరుకుపోయిన సమస్యల పట్ల జనంలో అయితే అసహనం వ్యక్తం అవుతోంది అని అంటున్నారు. దానికి తాజాగా ఒక వార్డు ప్రజానీకం వెళ్ళబుచ్చిన మనోభావాలే ఉదాహరణ అంటున్నారు.

**మా దుస్థితి ఇదీ అంటూ :**

తాజాగా పిఠాపురం మున్సిపాలిటీ లోని 28వ వార్డు ప్రజలు అయితే తమ వద్దకు వచ్చిన మున్సిపల్ అధికారిని చుట్టుముట్టి మరీ అనేక ఫిర్యాదులే చేశారు. తమ బాధను కూడా వారు వ్యక్తం చేశారు. తాము సమయానికి సకాలంలో పన్నులు కడుతున్నామని వారు గుర్తు చేస్తున్నారు. అయినా తమకు ఏమిటీ ఈ దుస్థితి అని ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ ఏఈని అయితే వారు ఏకంగా నిర్బంధించి మరీ ప్రశ్నల వర్షం కురిపించారు. తాము గత కొంతకాలంగా మురికి నీటిలోనే ఉంటున్నామని కూడా వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అధికారులు పాలకుల మీదనే :**

తమ సాధక బాధకాలను అధికారులు పాలకులు కనీసంగా కూడా చూడరా అని ఆ వార్డు జనాలు అయితే మండిపడుతున్నారు. ఇక ఉప ముఖ్యమంత్రిగా తమ నియోజకవర్గానికి చెందిన వారు తాము ఓటేసి గెలిపించిన పవన్ కళ్యాణ్ ఉండడం సంగతి ఎలా ఉన్నా ముందు ఆయన ఒక ఎమ్మెల్యేగా ఉండాలని వారు గట్టిగా కోరుతున్నారు. తొలుత పవన్ ఎమ్మెల్యేగా తనను ఎన్నుకున్న ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గానికి న్యాయ్మ్ చేస్తూ అభివృద్ధి చేయాలని కూడా వారు కోరుతున్నారు. ఇక స్థానికంగా ఉన్న జనసేన నేతలు అయితే చాలా మంది ఫోటోలకే పరిమితం అవుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఫోకస్ పెట్టాల్సిందేనా :**

ఢిల్లీకి రాజు అయినా తల్లికి కొడుకే అని అంటారు. ఎంతటి ఉన్నత పదవుల్లో ఉన్నా ప్రజా ప్రతినిధిగా ముందు ఎవరైనా ఒక స్థానం నుంచి గెలవాల్సిందే. అలా చూస్తే తాము గెలిచిన సీటు పదిలంగా ఉంటే అన్నీ బాగా ఉంటాయి. అలాంటి పునాది లాంటి పిఠాపురం సీటు విషయంలో పవన్ కళ్యాణ్ మరింత ఫోకస్ పెట్టాల్సి ఉందని ఆ వార్డు ప్రజలు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలను బట్టి అర్థం అవుతోంది అంటున్నారు. తమ సమస్యలు ఇవీ అని జనాలు చెబుతున్నారు. అధికారులు ఎన్నుకున్న వారు న్యాయం చేయాలని కోరుతున్నారు. మరి పిఠాపురాన్ని జనసేనానికి కంచుకోటగా చేస్తామని చెబుతున్న జనసైనికులు సైతం రంగంలోకి దిగి ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గాలు చూడాలని కోరుతున్నారు. ఏది ఏమైనా పిఠాపురం అయితే పవన్ ని పిలుస్తోంది. చూడాలి మరి జనసేన ఏ విధంగా స్పందిస్తుందో.

# తెలంగాణ అనుభవమే చంద్రబాబుకు పాఠం!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పక్క రాష్ట్రం తెలంగాణ నుంచి పాఠాలు నేర్చుకుంటున్నారా? రాజకీయ, పాలనా రంగాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు వేరేవారి నుంచి ఏమైనా తెలుసుకుంటారా? అంటే ఓ విషయంలో ఆయన పక్క రాష్ట్రం అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని సరికొత్తగా ప్రయాణిస్తున్నారని అంటున్నారు. దేశంలో సీనియర్ నాయకుడైన చంద్రబాబు నుంచి ఎవరైనా, ఏదైనా తెలుసుకోవాలని కోరుకుంటారు. కానీ, చంద్రబాబు మాత్రం తెలంగాణ నుంచి నేర్చుకోవడమేంటి? అన్న ప్రశ్నకు ఆగస్టు 15 నుంచి ప్రవేశపెట్టబోతున్న స్త్రీశక్తి పథకం సమాధానం కాబోతోందని అంటున్నారు.గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు వాటి అమలు దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ ఏడాది జూన్ నెలలో తల్లికి వందనం పథకం అమలు చేయగా, అంతకుముందు ఉగాదికి దీపం–2 పథకాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఇక తాజాగా అన్నదాతా సుఖీభవ కింద రైతుల అకౌంట్లలో నగదు జమ చేశారు. ఈ విధంగా మూడు హామీలను నెరవేర్చిన చంద్రబాబు ఈ నెల 15 నుంచి నాలుగో హామీగా స్త్రీశక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఈ పథకం కింద ఏడాదికి దాదాపు రెండు వేల కోట్లు వెచ్చించనున్నారు.

మిగతా సంక్షేమ పథకాలతో పోల్చితే తక్కువ ఖర్చు, ఎక్కువ ప్రచారం వచ్చే ఉచిత ప్రయాణ పథకాన్ని ఇంత ఆలస్యంగా అమలు చేయడం వెనుక చంద్రబాబు వ్యూహాలు ఉన్నాయని చెబుతున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే హడావుడిగా ఆరంభంగా ఈ పథకాన్ని అమలు చేసి అబాసు పాలుకావడం కన్నా, కాస్త సమయం తీసుకున్నా, ఎలాంటి సమస్యలు లేకుండా అమలు చేయాలని భావించడమే ఆలస్యానికి కారణంగా విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఇంతకు ముందు కర్ణాటక, తెలంగాణల్లో అమలు చేస్తున్నారు. ఈ రెండు రాష్ట్రాలకన్నా ముందుగా తమిళనాడు, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత ప్రయాణాన్ని అనుమతించినా, అవి కేవలం చెన్నై, ఢిల్లీ మెట్రో నగరాలకే పరిమితం చేయడంతో పెద్దగా సమస్యలు ఎదురుకాలేదు. కానీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవను అందుబాటులోకి తేవడం తీవ్ర విమర్శలకు, ఎన్నో వివాదాలు, గలాటాలకు కారణమైంది. దీంతో ఈ పథకం ద్వారా మంచి పేరుకన్నా, ఆయా రాష్ట్రప్రభుత్వాలు అప్రతిష్టనే మూటగట్టుకున్నాయన్న ప్రచారం ఉంది.ఈ నేపథ్యంలో పక్కనే ఉన్న తెలుగు రాష్ట్రం తెలంగాణలో ఉచిత బస్సు పథకంలో ఎదురైన అనుభవాలను పాఠంగా తీసుకున్న చంద్రబాబు ఏపీలో ఆ ఇబ్బందులు ఎదురుకాకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నారని అంటున్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన రెండు రోజుల్లోనే ఉచిత బస్సు అందుబాటులోకి తెచ్చారు. ఆ సమయంలో ముందస్తు సన్నాహాలు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆటోడ్రైవర్ల దగ్గర నుంచి ఉచిత ప్రయాణం ద్వారా లబ్ధిపొందిన మహిళా ప్రయాణికులు వరకు అంతా నిరసన గళం వినిపించేవారు.

ఏడాదిన్నర తర్వాత ఈ పరిస్థితిలో కొంత మార్పు వచ్చినా తొలినాళ్లలో ఏర్పడిన దురాభిప్రాయం ఇప్పటికీ తొలగిపోలేదు.

దీంతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉచిత బస్సు ప్రయాణం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ పథకం అమలు చేస్తే ఆర్టీసీ బస్సుల్లో ఏ మేర రద్దీ పెరుగుతుందనే అంచనా వేయడంతోపాటు అందుకు తగ్గ ఏర్పాట్లు అన్నీ చేశాకే అమలు చేయాలని నిర్ణయించుకున్నారని చెబుతున్నారు. అదనపు సిబ్బందిని సమకూర్చుకోవడం, కొత్త సర్వీసులను అందుబాటులోకి తేవడం, ప్రయాణికుల మధ్య వివాదాలు లేకుండా, ప్రయాణికుల భద్రతకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా అనేక చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా బస్సుల్లో కెమెరాలు అమర్చడంతోపాటు కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు సమకూర్చాలన్న నిర్ణయం కూడా విశేషంగా చెబుతున్నారు.కర్ణాటక, తెలంగాణల్లో ఉచిత పథకం అమలు చేసిన తొలినాళ్లలో రద్దీని సరిగా అంచనా వేయలేకపోవడం, ప్రయాణికుల భద్రతను విస్మరించడం, అదనపు సర్వీసులు లేకపోవడంతోనే ఇబ్బందులు ఎదురైనట్లు చెబుతున్నారు. ఈ సమస్యలను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవానికి తోడుగా తెలంగాణ పాఠాలను కూడా దృష్టిలో పెట్టుకుని 'స్త్రీశక్తి' పథకాన్ని పకడ్బందీగా, వివాదాలు, సమస్యలకు ఆస్కారం లేకుండా అమలు చేయాలని భావిస్తున్నారని చెబుతున్నారు.

# 2029 ఎన్నికల్లో టీడీపీ జనసేన ఎందుకు విడిపోతాయి అంటే ?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగుదేశం కూటమి మరో పదిహేనేళ్ళ పాటు కొనసాగుతుందని అలా జరగాలని పదే పదే జనసేన అధినాయకుడు ఉప ముఖ్యమంత్రి అంటూంటారు. ఏపీలో అభివృద్ధి దృష్ట్యా ఒకే ప్రభుత్వం ఉండాలని ఆయన కోరుకుంటూంటారు. అంతే కాదు ఏపీలో రాజకీయాల వల్ల కూడా వైసీపీని దూరం పెట్టేందుకు సైతం కూటమి పొత్తులను ఆయన మనసారా ఆహ్వానిస్తున్నారు అన్నది ఒక రాజకీయ విశ్లేషణ. అలాగే తెలుగుదేశం పార్టీ కూడా అంతా కలిసే మరోసారి ఎన్నికలకు వెళ్ళాలని చూస్తోంది అని అంటారు. బీజేపీకి ఏపీలో పొత్తులు ఉంటే తప్ప కమలం వికసించదు. ఈ నేపథ్యంలో కూటమి శరణ్యం అవుతోంది. మరి ఇంతలా కూటమి పటిష్టంగా ఉంటే జనసేన టీడీపీ విడిపోతాయా ఒకవేళ అదే జరిగితే ఆ అవకాశాలు ఎంతవరకు ఉన్నాయన్న చర్చ అయితే సాగుతోంది.

**అనేక రాజకీయ కారణాలు :**

రాజకీయ పార్టీల మధ్య పొత్తులు ఎపుడూ శాశ్వతం కాదు. పొత్తు ఉండాలనీ లేదు, అలాగని విడిపోకూడదని కూడా ఎక్కడా లేదు. ఏపీలో చూసినా రాజకీయ కారణాల వల్లనే పొత్తులు పెటాకులు అయ్యే సూచనలు అయితే 2029 ఎన్నికల నాటికి కచ్చితంగా ఉంటాయని అంటున్నారు. అవేమిటి అంటే జనసేన పార్టీ 21 అసెంబ్లీ సీట్లఓ 100 స్ట్రైక్ రేట్ ని సాధించింది. అలా మాకు అంతటి బలం ఆదరణ ఉందని ఆ పార్టీ నమ్మకం. అయితే జనసేన ఓటు షేర్ ఏపీ పాలిటిక్స్ లో కేవలం ఆరు శాతమే అన్నది టీడీపీ లెక్కగా ఉంది అని అంటున్నారు. ఇలా ఈ రెండు పార్టీల మధ్య వాదనలు ఉన్నాయి. ఇవి పెరిగి పెద్దవి అయ్యే అవకాశాలు అయితే చాలానే ఉన్నాయని అంటున్నారు.

**సొంతంగానే ఎన్నికలకు :**

ఇక టీడీపీలో ఇపుడు లోకేష్ యువ బృందం సందడి అధికంగా వుంది. వారి ప్రభావం సైతం చాలా కనిపిస్తోంది. పార్టీ నిర్ణయం పైన లోకేష్ ప్రాధాన్యత కూడా ఎక్కువ అని ప్రచారంలో ఉన్న మాట. ఆ విధంగా చూస్తే లోకేస్ యువ బృందం ఒక వాదనను పైకి తెస్తోంది అని అంటున్నారు. జగన్ మాదిరిగానే వచ్చే ఎన్నికల్లో సొంతంగా టీడీపీ ఎన్నికలకు పోవాలన్నదే ఆ వాదన అని చెబుతున్నారు. టీడీపీ బలమైన పార్టీ అని 2024లో సైతం సొంతంగా పోటీ చేస్తే గెలిచి వచ్చేది అని బ్రహ్మండమైన మెజారిటీ కూడా వచ్చి ఉండేది అన్నది వారి వాదన.

**బాబు బీజేపీ అదేనా :**

మరో వైపు చూస్తే బీజేపీతో బాబు పొత్తుల ట్రాక్ రికార్డు ఒక యాంటీ సెంటిమెంట్ గా ఉంది అని అంటున్నారు. చంద్రబాబు ఒక ఎన్నికల్లో బీజేపీతో కలిస్తే మరో ఎన్నికల్లో వేరుపడతారు. లేకపోయినా కలసి పోటీ చేస్తే ఓటమి పలకరిస్తోంది. 1999లో బీజేపీతో పొత్తు పెట్టుకుని గెలిచిన బాబు 2004 నాటికి ఆ పొత్తుని కొనసాగించినా కూడా ఓటమి పాలు అయ్యారు. దాంతో బీజేపీతో పొత్తులు లేవని ప్రకటించారు. ఇక 2014 ఎన్నికల్లో నరేంద్ర మోడీతో పొత్తు పెట్టుకుని గెలిచిన బాబు 2019 నాటికి ఆ పార్టీని వీడి ఒంటరిగా పోటీ చేసి ఓటమి చెందారు. ఇపుడు 2024లో బీజేపీతో కలిశారు, గెలిచారు, కానీ 2029 నాటికి యాంటీ సెంటిమెంట్ వర్కౌట్ అయితే ఈ పొత్తులు ఉంటాయా ఉన్నా గెలుపు సాధ్యమా అన్నది చర్చగా ఉంది అంటున్నారు.

**జనసేన డిమాండ్లు భారీగానే :**

ఇక ఏపీలో టీడీపీతో పొత్తుకు ఆసక్తిని చూపిస్తున్న జనసేన వచ్చే ఎన్నికల నాటికి కచ్చితంగా 50 ఎమ్మెల్యే సీట్లకు తక్కువ కాకుండా డిమాండ్ చేస్తుంది అని అంటున్నారు. వైసీపీ నుంచి జనసేనలోకి చేరిన మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేల కోసం ఈ అదనపు సీట్లు కోరడం అనివార్యం అని అంటున్నారు. అంటే మొత్తం 225 అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని అనుకున్నా అందులో పెరిగిన 50 అదనపు సీట్లూ జనసేనకు ఇచ్చేస్తే ఇక తమ్ముళ్ళకు కొత్త సీట్లు ఎలా అన్నది ఒక చర్చ పసుపు దళంలో ఉండనే ఉంటుంది. అంతే కాకుండా బీజేపీ సైతం వచ్చేసారి మరో 20 సీట్లు కోరితే అపుడు కేవలం 155 సీట్లకే పరిమితం అయి టీడీపీ పోటీ చేయాల్సి ఉంటుంది. ఈ రకమైన లెక్కలు పరిమితులు పరిధిలు ఇవన్నీ టీడీపీలో ఆశావహుల ఆశలను చంపేస్తాయి అని అంటున్నారు. అంతే కాదు పెరిగిన సీట్లలో మరింత మంది కొత్త వారు పార్టీకి సేవలు అందించిన వారు పోటీ చేయాలని అనుకుంటే మిత్రులకే ఏకంగా 70 సీట్లు సమర్పించుకోవడం అన్నది కుదరదు అని అంటున్నారు.

**అక్కడ పేచీతోనే అలా :**

దాంతో సీట్ల దగ్గర వచ్చే పేచీతోనే 2029 ఎన్నికల్లో మిత్రుల మధ్య విభేదాలు మొదలై అవి కాస్తా చివరికి పెటాకులకు దారి తీస్తాయని అంటున్నారు. ఒక వేళ అలా కాదు అని జనసేన అధినాయకత్వం తమకు తగ్గించిన సీట్లకు సైతం సర్దుకుపోయినా ఆ పార్టీలో అసంతృప్తి చెలరేగడం ఖాయమని అది కూడా కూటమి విజయానికి ఇబ్బందిగా మారుతుదని అంటున్నారు. ఇంకో వైపు బీజేపీకి ఎక్కువ సీట్లు ఇవ్వకపోయినా ఇబ్బంది ఇచ్చినా ఇబ్బంది ఇలా పొత్తులే సమస్యగా మారుతాయని అంటున్నారు. మొత్తానికి చూస్తే 2024 మ్యాజిక్ 2029 నాటికి రిపీట్ అయ్యే చాన్సే లేదని అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# సునీత అంతరంగం అర్థమవుతోందా? ఆ ప్రశ్నలకు బదులిచ్చేవారు ఎవరు?



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత లేవనెత్తున్న ప్రశ్నలు మరోమారు చర్చనీయాంశంగా మారుతున్నాయి. తండ్రిని కోల్పోయి ఆరేళ్ళుగా పోరాటం చేస్తున్న తనకు న్యాయం చేసే బాధ్యతను ఎవరు తీసుకుంటారనే అంశం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి స్వయాన చిన్నాన్న కుమార్తె అయిన సునీత గత ఐదేళ్లు న్యాయం కోసం అలుపు ఎరుగని పోరాటం చేశారు. స్థానిక కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు తన తండ్రి వివేకా కేసులో నిందితులకు వ్యతిరేకంగా సుదీర్ఘ న్యాయ పోరాటం చేశారు. అయితే వివేకా కేసులో విచారణ పూర్తయిందని, కోర్టు మళ్లీ ఆదేశిస్తే తిరిగి విచారణ ప్రారంభిస్తామని దర్యాప్తు సంస్థ సీబీఐ ఇటీవల సర్వోన్నత న్యాయస్థానంలో అఫిటవిట్ వేసింది. దీంతో దోషులను శిక్షించకుండానే దర్యాప్తు ముగిసిందని చెప్పడంపై తీవ్ర ఆవేదనకు గురవుతున్న వైఎస్ సునీత.. తన తండ్రిని హతమార్చిన వారిని శిక్షించాలని ప్రజలను కోరుతుండటం రాజకీయ ప్రాధాన్యంశంగా మారిందని అంటున్నారు. ఆరేళ్ల క్రితం తన నివాసంలోనే వివేకానందరెడ్డి హత్యకు గురయ్యారు. ఆయన మరణానికి తొలుత గుండెపోటుగా ప్రచారం చేసినా ఆ తర్వాత గొడ్డలిపోటుగా గుర్తించి హత్య కేసు నమోదు చేశారు. ముందు స్థానిక పోలీసులు విచారణ జరిపిన వివేకా హత్య కేసు హైకోర్టు ఆదేశాలతో సీబీఐకి బదిలీ అయింది. దీంతో దర్యాప్తు జరిపిన సీబీఐ పలువురు నిందితులను అరెస్టు చేసింది. వీరిలో కొందరికి బెయిలు కూడా మంజూరైంది. అయితే హత్యకు ప్రధాన సూత్రధారిగా సునీత అనుమానిస్తున్న కడప ఎంపీ అవినాశ్ రెడ్డికి బెయిలు మంజూరు చేయడంపై ఆమె తొలి నుంచి అసంతృప్తిగా ఉన్నారు. అవినాశ్ బెయిలు రద్దు కోసం ఎంత ప్రయత్నించినా కుదురడం లేదు. మరోవైపు అవినాశ్ రెడ్డిని రాజకీయంగా దెబ్బ కొట్టాలనే ప్రయత్నాలు సఫలం అవ్వడం లేదు.

ఈ పరిస్థితుల్లో మరోమారు వివేకా హత్య కేసును తెరపైకి తీసుకువచ్చి కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఆయన పార్టీ వైసీపీకి నష్టం చేయాలని సునీత ప్రయత్నాలు ఆరంభించారని అంటున్నారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల వేళ సొంత ఊరు వచ్చిన వైఎస్ సునీత తన తండ్రి హత్యతోపాటు అనేక అంశాలపై స్పందిస్తూ వైసీపీని ఇరుకునపెట్టే వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు చెబుతున్నారు. తన తండ్రిని సొంత వారే చంపారని తెలుసుకుని షాక్ కు గురైనట్లు చెప్పిన సునీత, తమ ముందు ఆడుకున్న చిన్న పిల్లాడు అవినాశ్ రెడ్డి తన తండ్రిని చంపిస్తాడని కలలో కూడా ఊహించలేదని రెండు రోజుల క్రితం సునీత వ్యాఖ్యానించారు. అంటే పులివెందుల ఎన్నికల నేపథ్యంలో అవినాశ్ రెడ్డిని ఇబ్బంది పెట్టడమే ఆమె ఉద్దేశంగా కనిపిస్తోందని అంటున్నారు. ఇదే సమయంలో టీడీపీ కూటమి నేతలు బీటెక్ రవి, ప్రస్తుతం వైసీపీలో ఉన్న సతీశ్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తన తండ్రిని చంపారని లేఖ రాయాల్సిందిగా అవినాశ్ రెడ్డి చెప్పారని, దానికి తాను తిరస్కరించానని సునీత వెల్లడించారు.

ఇదంతా పరిశీలిస్తే, వివేకా హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని, రాజకీయంగా వారి ఉనికి లేకుండా చేయాలని సునీత భావిస్తున్నారు. ఇందుకోసం కూటమి పెద్దల అండదండలు ఆశిస్తున్నారని చెబుతున్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటం, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కేంద్రంలోనూ పరపతి ఉండటంతో తన తండ్రి హత్య కేసును పునర్విచారణ జరిపేలా దర్యాప్తు సంస్థను ఆదేశిస్తారని సునీత ఆశిస్తున్నారు. అయితే ఆమె అంతరంగాన్ని కూటమి నేతలు అర్థం చేసుకున్నారో లేదో కానీ ఇంతవరకు వివేకా హత్య కేసుపై ప్రభుత్వం నుంచి ఆమెకు ఎలాంటి భరోసా దక్కలేదని చెబుతున్నారు.

## 2027 ప్రపంచకప్‌లో రోహిత్ ఆడాలి..

## అది అతడి కల: చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్

- 2027 వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ కచ్చితంగా ఆడాలన్న దినేశ్ లాడ్
- ప్రపంచకప్ గెలవాలన్నది రోహిత్ కల అని వెల్లడి
- 2011 జట్టులో లేని లోటును తీర్చుకోవాలని సూచన
- కెప్టెన్సీ విషయం బీసీసీఐ, సెలెక్టర్ల ఇష్టమని వ్యాఖ్య
- రోహిత్‌లో ఇంకా పట్టుదల, సాధించాలన్న తపన ఉన్నాయని స్పష్టీకరణ



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ వన్డే భవిష్యత్తుపై ఊహాగానాలు వెల్లువెత్తుతున్న వేళ, అతని చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2027లో జరిగే వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ కచ్చితంగా ఆడాలని, ఆ మెగా ట్రోఫీని గెలవాలన్నది అతని చిరకాల స్వప్నమని ఆయన అన్నారు.

ఇటీవల ఒక వార్తా సంస్థతో మాట్లాడుతూ దినేశ్ లాడ్ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "2027 వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ తప్పకుండా ఆడాలి. ఆ ట్రోఫీని గెలవడం ఎప్పటినుంచో అతని కల. దురదృష్టవశాత్తు 2011లో ప్రపంచకప్ గెలిచిన జట్టులో అతనికి చోటు దక్కలేదు" అని లాడ్ గుర్తుచేశారు. ఆ లోటును భర్తీ చేసుకునేందుకు రోహిత్‌కు మరో అవకాశం ఇవ్వాలని ఆయన సూచించారు.

గత ఏడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత ఆ ఫార్మాట్‌కు, ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ విజయం అనంతరం టెస్టు క్రికెట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 38 ఏళ్ల వయసులో ఉన్న రోహిత్, వన్డేలకు కూడా వీడ్కోలు పలుకుతాడనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో దినేశ్ లాడ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. జట్టుకు ఎవరు నాయకత్వం వహించాలనేది బీసీసీఐ, సెలెక్టర్లు నిర్ణయిస్తారని, అయితే ఒక ఆటగాడిగా రోహిత్ సేవలు జట్టుకు ఇంకా అవసరమని లాడ్ స్పష్టం చేశారు. "అతను జట్టుకు కెప్టెన్‌గా ఉంటాడా? లేదా? అనేది బీసీసీఐ, సెలెక్టర్ల ఇష్టం. కానీ, అతనిలో ఇంకా పరుగులు చేయాలన్న ఆకలి, గెలవాలన్న పట్టుదల ఉన్నాయి. కాబట్టి 2027 ప్రపంచకప్ జట్టులో అతడు కచ్చితంగా ఉండాలి" అని ఆయన గట్టిగా చెప్పారు.

రోహిత్ శర్మ తన వన్డే కెరీర్‌లో ఇప్పటివరకు 273 మ్యాచ్‌లు ఆడి 48.76 సగటుతో 11,168 పరుగులు చేశాడు. ఇందులో 32 సెంచరీలు, 58 అర్ధసెంచరీలు ఉన్నాయి. వన్డే క్రికెట్‌లో మూడు డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక ఆటగాడిగా రోహిత్ పేరిట అరుదైన రికార్డు ఉంది.

## జాన్ బట్లర్ మరణం.. తొలి మ్యాచ్‌లోనే డకౌట్ అయిన కొడుకు





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ జోస్ బట్లర్ కష్టకాలాన్ని ఎదుర్కొంటున్నాడు. బట్లర్ తండ్రి వారం క్రితం మరణించారు. ఈ విషాదకర సంఘటన తర్వాత కన్నీళ్లను అణుచుకోని వారం తర్వాత హండ్రడ్ లీగ్ లో తన తొలి మ్యాచ్ లో ఆడిన బట్లర్ డకౌటయ్యాడు. ఆగస్టు 9 (శనివారం) ఓవల్ ఇన్విన్సిబుల్స్‌తో జరిగిన మ్యాచ్ లో మాంచెస్టర్ ఒరిజినల్స్ తరపున ఆడుతున్న బట్లర్ నాలుగు బంతులాడి గోల్డెన్ డక్ గా వెనుదిరిగాడు. జాసన్ బెహ్రెన్‌డార్ఫ్ బౌలింగ్ లో డ్రైవ్ చేయడానికి ప్రయత్నించిన బట్లర్ కు టైమింగ్ మిస్ కావడంతో డోనోవన్ ఫెర్రీరాకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కు చేరాడు. బట్లర్ తండ్రి వారం క్రితం మరణించడంతో మాంచెస్టర్ ఒరిజినల్స్ జట్టు మొత్తం అతనికి నల్లటి ఆర్మ్ బ్యాండ్ ధరించి నివాళులు అర్పించారు. మ్యాచ్ తర్వాత బట్లర్ తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ లో " రెస్ట్ ఇన్ పీస్ డాడ్.. థాంక్స్ ఫర్ ఎవ్రీ థింగ్". అని తన తండ్రికి నివాళులు అర్పించాడు. ఈ సీజన్ లో హండ్రెడ్ లీగ్ లో బట్లర్ కు ఇది తొలి మ్యాచ్. అంతకముందు తన తొలి మ్యాచ్ లోనూ బట్లర్ విఫలమయ్యాడు. సదరన్ బ్రేవ్స్‌తో జరిగిన మ్యాచ్ లో 18 బంతుల్లో 22 పరుగులు మాత్రమే చేశాడు. ఐపీఎల్ 2025 సీజన్ లో గుజరాత్ టైటాన్స్ తరపున బట్లర్ అద్భుతంగా రాణించాడు. 163.03 స్ట్రైక్ రేట్‌తో 538 పరుగులు చేశాడు. వీటిలో ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మాంచెస్టర్ ఒరిజినల్స్ పై ఓవల్ ఇన్విన్సిబుల్స్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన మాంచెస్టర్ ఒరిజినల్స్ నిర్ణీత 100 బంతుల్లో 128 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ ఫిల్ సాల్ట్ 41 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. రషీద్ ఖాన్ మూడు వికెట్లు తీసుకొని ప్రత్యర్థి జట్టును కట్టడి చేశాడు. అనంతరం లక్ష్య ఛేదనలో ఓవల్ ఇన్విన్సిబుల్స్ 57 బంతుల్లోనే వికెట్ నష్టానికి 129 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్లు విల్ జాక్స్ (61), టవాండా ముయేయే (59) మెరుపు హాఫ్ సెంచరీలు చేశారు.

## పోలీస్ స్టేషన్‌లో దయాల్‌పై కేసు.. ఆర్సీబీ పేసర్‌పై నిషేధం





**హైదరాబాద్ పెన్ పవర్:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫాస్ట్ బౌలర్ యష్ దయాల్ కు ఊహించని షాక్ తగిలింది. 27 ఏళ్ల ఈ ఉత్తర ప్రదేశ్ పేసర్ లోకల్ టోర్నీలో ఆడేందుకు గ్రీన్ సిగ్నల్ లభించలేదు. ఆగస్టు 17న యూపీ టీ20 లీగ్ మూడవ ఎడిషన్ ప్రారంభం కానుంది. ఈ టోర్నీ ఆడకుండా యష్ దయాల్ పై ఉత్తర ప్రదేశ్ క్రికెట్ బోర్డు అతనిపై నిషేధం విధించింది. %ఖూజూ% వర్గాల సమాచారం ప్రకారం, దయాల్ పై కేసు నమోదవడంతో అతను ఈ టోర్నీలో ఆడేందుకు అర్హత లభించలేదు. ఈ సంవత్సరం ఐపీఎల్ సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సిబి) టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషించిన దయాల్ ను గోరఖ్‌పూర్ లయన్స్ జట్టు కొనుగోలు చేసింది. ఘజియాబాద్ కు చెందిన ఒక మహిళ తనపై లైంగిక దోపిడీకి పాల్పడుతున్నాడని.. ఐదు సంవత్సరాలుగా శారీరక సంబంధం కలిగి ఉన్నాడని ఆరోపించిన తర్వాత దయాల్ పై జూలై 6న %దీచీ% సెక్షన్ 69 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. జూన్ 21, 2025న ఆమె ముఖ్యమంత్రి ఆన్‌లైన్ ఫిర్యాదుల పోర్టల్ (%×+=ూ%) ద్వారా ఈ ఆర్సీబీ పేసర్ పై ఫిర్యాదు చేసింది. ఎఫ్ఐఆర్ దాఖలు చేసిన తర్వాత, దయాల్ తన అరెస్టును నిలిపివేయాలని కోరుతూ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాడు. తన రిట్ పిటిషన్‌లో, వివాహం సాకుతో ఆ మహిళతో ఎటువంటి శారీరక సంబంధం ఏర్పరచుకోలేదని దయాల్ తన రిట్ పిటిషన్‌లో పేర్కొన్నాడు. యష్ దయాల్ ను రూ.7 లక్షలకు గోరఖ్‌పూర్ లయన్స్ ఒప్పందం కుదుర్చుకుంది. దయాల్ ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్, ఆర్సీబీ జట్ల తరపున ఆడాడు. 43 మ్యాచ్‌ల్లో 41 వికెట్లను పడగొట్టాడు. 2022లో హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో టైటిల్ గెలిచిన జట్టులో సభ్యుడు. ఆ సీజన్‌లో తొమ్మిది మ్యాచ్‌ల్లో 11 వికెట్లు పడగొట్టాడు. 2023లో అతనికి చేదు జ్ఞాపకం మిగిలింది. దయాల్ బౌలింగ్ లో కేకేఆర్ బ్యాటర్ రింకు సింగ్ వరుసగా ఐదు సిక్సర్లు బాదడంతో అతనికి కష్టకాలం మొదలయింది. అయితే 2024 లో రాయల్ ఛాలెంజర్స్ జట్టులో చేరిన దయాల్ నిలకడగా రాణించి ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు.



తెల్లగా అందంగా కనిపిస్తున్న సోనమ్ కపూర్!

## టోన్డ్ అందాలతో గుబులు పుట్టించిన మలైకా

మలైకా అరోరా పరిచయం అవసరం లేదు. పవన్ కల్యాణ్ గబ్బర్ సింగ్ లో %-%కెవ్వు కేక%-% సాంగ్ తో అలరించిన ఈ బ్యూటీ ఐటమ్ భామగా బాలీవుడ్ లోను ఫేమస్. ముఖ్యంగా సల్మాన్ సోదరుడు ఆర్బాజ్ ఖాన్ నుంచి విడిపోయాక యువహీరో అర్జున్ కపూర్ తో ప్రేమాయణం సాగించిన మలైకా నిరంతరం వార్తల్లో నిలిచింది. ప్రస్తుతం అర్జున్ నుంచి బ్రేకప్ అయిన మలైకా ఒంటరిగా ఉంది. ఇటీవల పూర్తిగా తన కెరీర్ పైనే ఫోకస్ చేసింది. కొద్దిరోజుల క్రితం కుమారుడు అర్హాన్ ఖాన్ తో కలిసి విదేశీ విహార యాత్ర నుంచి ఫోటోలు, వీడియోలను షేర్ చేసింది మలైకా. ఈ యాత్రలోను మలైకా ఎక్కడా తగ్గలేదు. వరుసగా బికినీ ఫోటోలను షేర్ చేసి ఆశ్చర్యపరిచింది. మలైకా బీచ్ షికార్లు ఎల్లపుడూ చర్చగా మారుతున్నాయి.

తాజాగా ముంబైలో గౌరవ్ గుప్తా బ్రైడల్ కాంటూర్ కలెక్షన్ లాంచ్ ఈవెంట్‌లో మలైకా అరోరా గుబులు రేపే రూపంతో కవ్వించింది. ఏజ్ లెస్ బ్యూటీకి 50 వయసు అంటే నమ్మశక్యం కాదు. వైట్ హాఫ్ షోల్డర్ కటౌట్ గౌన్ లో మలైకా దివ్యమైన రూపం యువహృదయాలను కదిలించింది. ముఖ్యంగా మలైకా టోన్డ్ దేహశిరులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేదిక ఏదైనా కచ్చితంగా మలైకా ఆ వేదికకు కేంద్రక ఆకర్షణగా మారుతోంది. ఇప్పుడు కూడా తన దివ్యమైన రూపంతో మతులు చెడగొట్టింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే..మలైకా అరోరా ఇటీవల బుల్లితెరపై రియాలిటీ షోల జడ్జిగా కొనసాగుతోంది. ముఖ్యంగా డ్యాన్స్ రియాలిటీ షోల జడ్జిగా బాగానే ఆర్జిస్తోంది. మరోవైపు ముంబైలో ఫ్యాషన్ ఈవెంట్లలోను మలైకా షో స్టాపర్ గా నిలుస్తోంది. సెలబ్రిటీ ఈవెంట్లు, ఫంక్షన్లలో మలైకా స్టన్నర్ గా నిలుస్తోంది.





అను ఇమ్మాన్యుయేల్ ఒక ప్రత్యేకమైన శైలిని తీసుకువస్తుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com